RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,255 | పేజీలు -12 | శనివారం - 10 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-



2లో

### అమరావతిలో చెస్ అకాడమీ..
## కోనేరు హంపికి మంత్రి లోకేశ్ హామీ

- మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి
- అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి
- హంపి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన మంత్రి
- ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ
- ఒలింపియాడ్ పతకాల విజేతగా నిలిచిన హంపిని అభినందించిన లోకేశ్

### ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ
# దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు
## ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్

- ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్
- ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక



హైదరాబాద్: ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన మిగతా 2 లో

### 'సర్' అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి..
## సీఈసీ రాజీనామా చేయాలి: కేటీఆర్



2లో

- సర్ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయన్న కేటీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించారని ఆరోపణ
- సీఈసీకి వ్యతిరేకంగా నేడు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. జరిగిన అక్రమాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి,

## విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2లో

దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం

## భారత పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత పౌర సాహస పురస్కారం



2లో

స్మిత్ కోలుకున్నాక పురస్కారం అందిస్తానన్న అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్
సహ పైలట్ దాడిని ఎదుర్కొని 174 మంది ప్రాణాలను కాపాడిన మచ్చర్
గాయపడినా కాక్‌పిట్ తలుపు తెరిచి ప్రయాణికులకు సహకరించిన పైలట్
దాడి చేసిన సహ పైలట్‌ను అదుపులోకి తీసుకున్న ప్రయాణికులు
ఆరుగురు ఇజ్రాయెల్ పౌరులకూ సాహస పురస్కారాలు



2లో

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన

స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటరాదన్న హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా బీసీలకు అండగా ఉంటామన్న చంద్రబాబు

### నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు..
# యోగి సర్కారు కీలక నిర్ణయం!
## పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం

- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు



ఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా 2 లో

## ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది
### తమిళనాడులో సీఎం విజయ్‌కు బూస్ట్..

: హరీశ్ రావు

- అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య



హైదరాబాద్: భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మిగతా 2 లో



2లో

### ఫలితాలు వచ్చినప్పుడే
## ప్రజాస్వామ్యం ఉన్నట్టా?: కిషన్ రెడ్డి

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం

# రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం
# వర్షాభావ పరిస్థితులపై సమావేశం
## 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి

- 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం
- వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి
- ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి గారు నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

### జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..
## నెలలోగా దరఖాస్తులు క్లియర్



2లో

- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

హైదరాబాద్: తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఈరోజు కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదంటూ గతంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా సమర్థించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం కోటా 50 శాతం మించకూడదన్న నిబంధనను హైకోర్టు గుర్తుచేయడం సమంజసమేనని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. న్యాయస్థానాల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, తమ కూటమి ప్రభుత్వం బీసీలకు పూర్తిస్థాయిలో రాజకీయంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పార్టీ తరఫున అధిక శాతం సీట్లు కేటాయించి, వారి రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కడాన్ని వైసీపీ సహించలేకపోయిందని చంద్రబాబు ఆరోపించారు. అందుకే కోర్టులకు వెళ్లి, బీసీల రాజకీయ వాటాను అడ్డుకునేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల కోటాను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు సుమారు 16,800 పదవులు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు.

## తన పార్టీలోకి సహచరుడిని ఆహ్వానించిన విజయసాయిరెడ్డి

అమరావతి: మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి తన నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు పనులను వేగవంతం చేశారు. త్వరలో ప్రారంభించనున్న పార్టీలోకి తన మిత్రుడు, టీటీడీ మాజీ సభ్యుడు ఓవి రమణను బహిరంగంగా ఆహ్వానించారు. ఈ ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. కొత్త పార్టీ ప్రారంభించబోతున్న సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. గతంలో తాను, ఓవి రమణ నాలుగేళ్ల పాటు టీటీడీ బోర్డు సభ్యులుగా కలిసి పనిచేశామని గుర్తుచేశారు. ఇప్పుడు తన కొత్త పార్టీలోనూ ఇద్దరం కలిసి పనిచేసి విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు అసలైన అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, తిరుమలలో వెయ్యి కాళ్ల మండపాన్ని పునర్నిర్మించాలని విజయసాయి రెడ్డి విజ్ఞప్తి చేశారు. జీయర్ స్వామి, ఇతర పీఠాధిపతుల ఆకాంక్ష మేరకు ఈ నిర్మాణం జరగాలని కోరారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా కొత్త రాజకీయ శక్తిని ఏర్పాటు చేసేందుకు విజయసాయి రెడ్డి ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయన కీలక నేతలను సంప్రదిస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు.

## ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు

హైదరాబాద్: భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

## 'సర్' అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి..
## సీఈసీ రాజీనామా చేయాలి: కేటీఆర్

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. జరిగిన అక్రమాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగానికి మించింది ఏదీ లేదని, ఏ ఒక్క భారత పౌరుడి ఓటు హక్కును హరించలేరని ఆయన స్పష్టం చేశారు. ఒక వ్యక్తిని కాపాడటం కోసం 140 కోట్ల మంది భారతీయుల హక్కులను ఎలా కాలరాస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును బలహీనపరిచే కుట్రలపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ూ×= ప్రక్రియలో భాగంగా, ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో భారీ ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రేపు హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. ఈ ఆందోళనలను భవిష్యత్తులో ఢిల్లీకి కూడా విస్తరిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

## పాక్ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్' అన్న భారత్..
## అసలు దాని అర్థం ఏంటి?

ఢిల్లీ: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ తీవ్ర విమర్శలు చేసింది. ఆ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్'గా అభివర్ణించింది. ఉగ్రవాదాన్ని అరికట్టడంపై దృష్టి పెట్టకుండా తప్పుడు ప్రచారానికి పాకిస్థాన్ ప్రాధాన్యం ఇస్తోందని భారత దౌత్యవేత్త రఘు పూరి ఆరోపించారు. గతంలో పాకిస్థాన్ పెంచి పోషించిన ఉగ్రవాద సంస్థలే ఇప్పుడు ఆ దేశానికి సమస్యగా మారాయని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విమర్శ వెనుక ఉన్న 'ఫామ్ 47' వివాదం ఏంటి?. 2024లో పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల నుంచి ఈ పదం ఎక్కువగా వినిపిస్తోంది. ఆ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన 'పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్' (పీటీఐ) పార్టీ ఆరోపించింది. ఎన్నికల ఫలితాలను మార్చి షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించింది. ఈ ఆరోపణలను పాక్ ప్రభుత్వం ఖండిస్తూ వచ్చినా, ఎన్నికల ఫలితాల లెక్కల్లో తేడాలున్నాయన్న అప్పటి వివాదంలో ప్రధాన అంశం. పాకిస్థాన్ ఎన్నికల్లో 'ఫామ్ 45' అనేది ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల వివరాలను చూపించే పత్రం. ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయన్న సమాచారం ఇందులో ఉంటుంది. 'ఫామ్ 47' మాత్రం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల ఫలితాలను కలిపి రూపొందించే తాత్కాలిక సమగ్ర ఫలితాల పత్రం. అంటే 'ఫామ్ 45' పోలింగ్ కేంద్రం స్థాయిలో, 'ఫామ్ 47' నియోజకవర్గం స్థాయిలో ఫలితాలను చూపిస్తాయి. 2024 ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో 'ఫామ్ 45'లో ఉన్న ఓట్ల వివరాలు, 'ఫామ్ 47'లో నమోదైన లెక్కలతో సరిపోలలేదని పీటీఐ ఆరోపించింది. తమ మద్దతుతో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల లెక్కల ప్రకారం గెలిచినా, తుది ఫలితాల్లో ఓడిపోయినట్లు చూపించారని పేర్కొంది. ఆ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ మద్దతున్న స్వతంత్ర అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాలు గెలుచుకున్నారు. అయినప్పటికీ పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) ఇతర పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కామన్వెల్త్ ఎన్నికల పరిశీలకుల నివేదికలోనూ కొన్ని 'ఫామ్ 47' పత్రాల్లో మార్పులు జరిగి ఉండొచ్చని పేర్కొన్నారు. దీంతో షరీఫ్ ప్రభుత్వాన్ని విమర్శించేందుకు పీటీఐ 'ఫామ్ 47 సర్కార్' అనే పదాన్ని వాడుతోంది. ఎన్నికల్లో అక్రమాల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమని ఆరోపించడమే ఈ పదం వెనుక ఉద్దేశం. ఐరాస వేదికగా భారత్ ఈ పదాన్ని ప్రస్తావించడంతో పాకిస్థాన్ ఎన్నికల విశ్వసనీయతపై ఉన్న వివాదం మరోసారి అంతర్జాతీయంగా చర్చకు వచ్చింది.

## ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు.. ఇది మా విధానం: టీడీపీ

అమరావతి: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో తెలుగుదేశం పార్టీ తన విధానాన్ని స్పష్టం చేసింది. చట్టపరమైన ఆమోదం లభించకపోయినా, పార్టీ తరఫున బీసీలకు 34 శాతం సీట్లు కేటాయించి వారి రాజకీయ గౌరవాన్ని కాపాడతామని కీలక ప్రకటన చేసింది. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు జీవో 105, 1065 ద్వారా 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం చేశామని, అయితే వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లడం వల్లే హైకోర్టు ఆ జీవోలను కొట్టివేసిందని టీడీపీ ఆరోపించింది. ఈ విషయంలో తాము వెనక్కి తగ్గకుండా సుప్రీంకోర్టును ఆశ్రయించామని, సీనియర్ న్యాయవాదులను నియమించి పోరాడినా దురదృష్టవశాత్తు అనుకూల తీర్పు రాలేదని తెలుగుదేశం పార్టీ గుర్తుచేసింది. అయినా సరే, బీసీల విషయంలో తమ నిబద్ధతను చాటుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా 34 శాతానికి తగ్గకుండా బీసీ వర్గాలకు సీట్లు కేటాయిస్తామని ఉద్ఘాటించింది. బీసీల రాజకీయ ఎదుగుదలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారికి న్యాయం చేయడమే తమ లక్ష్యమని, కానీ వారి హక్కులను అడ్డుకోవడమే వైసీపీ వైఖరి అని విమర్శించింది.

కుట్రలు చేసి, కోర్టులకు వెళ్లి రిజర్వేషన్లు పోయేలా చేసి, మళ్లీ తమపైనే ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టింది. నాడు హైకోర్టు రిజర్వేషన్లు కొట్టివేసినప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ, బీసీలకు న్యాయం చేసేందుకు కనీస ప్రయత్నం కూడా చేయలేదని ఆక్షేపించింది.

### బీసీలకు అండగా నిలిచింది టీడీపీనే

బీసీలకు రాజ్యాధికారం అనే మాటను తొలిసారిగా పలికి, వారికి అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని ఈ సందర్భంగా టీడీపీ గుర్తుచేసింది. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కారణంగా నాలుగు దశాబ్దాల క్రితమే బీసీల గళం వినిపించిందని, ఆ తర్వాత తాము ఆ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లామని తెలిపింది. 1995లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన ఘనత తమదేనని పేర్కొంది. బీసీలు తమకు అండగా ఉన్నారనే అక్కసుతోనే గత వైసీపీ ప్రభుత్వం వారిని అణగదొక్కే ప్రయత్నం చేసిందని, 30 ఏళ్లుగా అమలవుతున్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని ఆరోపించింది. దీనివల్ల సుమారు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసింది.

### గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో బీసీలకు మేలు

బీసీ ఫెడరేషన్లకు నాంది పలికింది కూడా తమ ప్రభుత్వమేనని టీడీపీ తెలిపింది. కులవృత్తులు, చేతివృత్తులను పరిరక్షించేందుకు, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు 'ఆదరణ' వంటి పథకాలను తీసుకువచ్చామని, ఈ పథకం కింద 341 రకాల పనిముట్లను 90 శాతం సబ్సిడీతో అందించామని గుర్తుచేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించింది. ఇందులో భాగంగా వడ్డెర్లకు 10 శాతం మైనింగ్ లీజులు, గీత కార్మికులకు 10 శాతం ఎక్సైజ్ షాపులు కేటాయించామని తెలిపింది. 'నేతన్న సేవ' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించే పథకాన్ని తామే ప్రారంభించామని, ఇప్పుడు 'మత్స్యకార సేవ' పథకం కింద ఆ సహాయాన్ని రూ.20,000కు పెంచామని వివరించింది. సబ్సిడీపై బోట్లు, డీజిల్ అందిస్తూ, తీరప్రాంతంలో వారి హక్కులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపింది. గత ప్రభుత్వం అన్యాయంగా తెచ్చిన జీవో నెంబర్ 217ను రద్దు చేసి మత్స్యకార సొసైటీల హక్కులను కాపాడామని, మత్స్యకార మహిళలకు సీ వీడ్ పెంపకంపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పింది. నాయీ బ్రాహ్మణులు నిర్వహించే సెలూన్లకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, దేవాలయాల్లో పనిచేసే వారికి భృతిని రూ.15,000 నుంచి రూ.25,000కు పెంచామని తెలిపింది. స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని పేర్కొంది. చట్టపరంగా ఏది ఏమైనప్పటికీ, రాజకీయంగా బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకుంటామని టీడీపీ పునరుద్ఘాటించింది.

## నందిగ్రామ్‌లో బీజేపీ రికార్డు విజయం..
## 1.22 లక్షల ఓట్ల భారీ మెజారిటీ!

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ చరిత్ర సృష్టించింది. ఆ పార్టీ అభ్యర్థి హసిరాణి రథ్ ఏకంగా 1,22,753 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1967 నుంచి నందిగ్రామ్‌లో గెలిచిన అభ్యర్థుల మెజారిటీల్లో ఇదే అత్యధికం. ఈ ఫలితంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. హసిరాణి రథ్‌కు 1,64,427 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు 41,674 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. సీపీఐ అభ్యర్థి శాంతి గోపాల్ గిరికి 5,779 ఓట్లు వచ్చాయి. ఆలిండియా సెక్యులర్ ఫ్రంట్ అభ్యర్థి అలీ మహమ్మద్ సబీర్ మీరాజ్ ఖాన్ 1,607 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్‌కు కేవలం 853 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉంది. ఆ పార్టీ అభ్యర్థి సంచిత ప్రధాన్ దే చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు మమతా బెనర్జీ ప్రకటించారు. అయినప్పటికీ బీజేపీకి కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. నందిగ్రామ్‌లో గతంలో అత్యధిక మెజారిటీ రికార్డు ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి పేరిట ఉండేది. 2016లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 81,230 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈసారి బీజేపీ అభ్యర్థి అంతకంటే ఎక్కువ మెజారిటీ సాధిస్తారని తాను ముందే అంచనా వేసినట్లు సువేందు అధికారి తెలిపారు. మైనారిటీ ఓట్లలోనూ బీజేపీ అభ్యర్థికి మద్దతు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచి సువేందు అధికారి కేవలం 9,665 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అయితే, భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలిచిన ఆయన నందిగ్రామ్‌ను వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. హసిరాణి రథ్.. సువేందు అధికారి మాజీ వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ తల్లి. చంద్రనాథ్ ఈ ఏడాది మే 6న మాధ్యమ్‌గ్రామ్‌లో హత్యకు గురయ్యారు.

## విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అమరావతి: విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. రాష్ట్రపతితో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అమ్మవారిని దర్శించుకోనున్నారు. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ దర్శన టికెట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్సవాలు జరిగే పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, త్వరితగతిన దర్శనం కోరుకునే వారి కోసం రూ.1000 ప్రత్యేక శీఘ్రదర్శనం టికెట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచింది. ఈ టికెట్లను 'మన మిత్ర' వాట్సాప్ సేవ ద్వారా పొందవచ్చని అధికారులు తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు మాత్రమే ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించినట్లు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. రద్దీని బట్టి సాయంత్రం వేళ కూడా వీఐపీ దర్శనాలకు మరో స్లాట్ కేటాయించే అవకాశం ఉందని వివరించారు. భక్తుల కోసం భారీ క్యూ కాంప్లెక్స్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.

## తమిళనాడులో సీఎం విజయ్‌కు బూస్ట్..
## రెండు ఉప ఎన్నికల్లోనూ టీవీకే ఘన విజయం!

తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఉప ఎన్నికల్లో భారీ విజయం దక్కింది. మధురాంతకం, ధారాపురం అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. రెండు స్థానాల్లోనూ ప్రధాన ప్రత్యర్థి డీఎంకే రెండో స్థానానికే పరిమితమైంది. ఈ ఫలితాలు విజయ్ ప్రభుత్వానికి రాజకీయంగా మరింత బలాన్ని ఇచ్చాయి. మధురాంతకం నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి మరగతం కుమరవేల్ 17,554 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆమెకు 61,470 ఓట్లు రాగా, డీఎంకే అభ్యర్థి పరంధామన్‌కు 43,916 ఓట్లు వచ్చాయి. అన్నాడీఎంకే అభ్యర్థి గణిత సంపత్ 38,770 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 27 మంది పోటీ చేయగా, 86.26 శాతం పోలింగ్ నమోదైంది. ధారాపురంలోనూ టీవీకే అభ్యర్థి సత్యభామ విజయకేతనం ఎగురవేశారు. ఆమెకు 62,596 ఓట్లు రాగా, డీఎంకే అభ్యర్థి సుకన్యకు 52,400 ఓట్లు వచ్చాయి. దీంతో సత్యభామ 10,196 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అన్నాడీఎంకే అభ్యర్థి భానుమతి 41,078 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక్కడ 22 మంది అభ్యర్థులు పోటీ చేయగా, 80.30 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. గతంలో అన్నాడీఎంకే తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. దీంతో ఖాళీ అయిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. టీవీకే, డీఎంకే, అన్నాడీఎంకేతో పాటు వామపక్షాలు, నామ్ తమిళర్ కట్చి కూడా పోటీలో నిలిచాయి. ఈ విజయాలు తమ ప్రభుత్వం గత నాలుగు నెలలుగా చేసిన పనులకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా టీవీకే నేతలు అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో హోరాహోరీ పోటీ నెలకొన్న నేపథ్యంలో రెండు స్థానాలనూ గెలుచుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మరోవైపు, రెండు చోట్లా ఓటమి పాలైన డీఎంకే, అన్నాడీఎంకే తమ ఫలితాలను సమీక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఉప ఎన్నికలు రెండు స్థానాలకే పరిమితమైనా, విజయ్ ప్రభుత్వానికి రాజకీయంగా మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి.

## జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..
## నెలలోగా దరఖాస్తులు క్లియర్

హైదరాబాద్: తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు. సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

## ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?: కిషన్ రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

## నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు..
## యోగి సర్కారు కీలక నిర్ణయం!

ఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు. 2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

## అమరావతిలో చెస్ అకాడమీ..
## కోనేరు హంపికి మంత్రి లోకేశ్ హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి చెస్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రఖ్యాత చదరంగ క్రీడాకారిణి, గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి చేసిన విజ్ఞప్తి పట్ల రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. అకాడమీ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేశ్‌తో కోనేరు హంపి, ఆమె తండ్రి అశోక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన హంపిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నీలో భారత మహిళల జట్టు కాంస్య పతకం సాధించడంలోనూ, వ్యక్తిగత విభాగంలో బోర్డు-1పై కాంస్యం గెలవడంలోనూ హంపి పోషించిన కీలక పాత్రను ఆయన ప్రశంసించారు. భవిష్యత్ తరం క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో అమరావతిలో ఒక ప్రత్యేక చెస్ అకాడమీని ఏర్పాటు చేయాలన్న తన ఆకాంక్షను హంపి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ బృహత్కార్యానికి ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అకాడమీ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో చదరంగ క్రీడకు మరింత ప్రోత్సాహం లభించనుంది.

## భారత పైలట్ స్మిత్ మచ్చర్‌కు
## ఇజ్రాయెల్ అత్యున్నత పౌర సాహస పురస్కారం

ఢిల్లీ: భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ విమానంలో సహ పైలట్ దాడి చేసినా వెనక్కి తగ్గలేదు.. తీవ్రంగా గాయపడినా ధైర్యంగా పోరాడి 174 మంది ప్రాణాలను కాపాడారు. ఆయన సాహసానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం అరుదైన గౌరవం ప్రకటించింది. దేశ అత్యున్నత పౌర సాహస పురస్కారాన్ని అందించనున్నట్లు అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ వెల్లడించారు. మచ్చర్ కోలుకున్న తర్వాత స్వయంగా పురస్కారాన్ని అందజేస్తానని తెలిపారు. గతవారం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. యూఏఈ దర్యాప్తు వివరాల ప్రకారం.. విమాన సహ పైలట్ హమామ్ అల్ హమామీ కాక్‌పిట్‌లోని గొడ్డలితో మచ్చర్‌పై దాడి చేశాడు. అనంతరం విమాన నియంత్రణను తన చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనను ఉగ్రదాడిగా యూఏఈ అధికారులు అభివర్ణించారు. తనపై దాడి జరిగినా మచ్చర్ ప్రతిఘటించారు. గాయాలతోనే కాక్‌పిట్ తలుపు తెరిచారు. దీంతో లోపలికి వచ్చిన ప్రయాణికులు దాడి చేసిన సహ పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి సాహసంతో విమానం ప్రమాదానికి గురికాకుండా నిలువరించగలిగారు. ఈ ఘటనలో ధైర్యంగా వ్యవహరించిన ఆరుగురు ఇజ్రాయెల్ పౌరులకు సైతం హెర్జోగ్ పౌర సాహస పురస్కారాలను అందించారు. తాలి మేనెస్, జ్వికా మేనెస్, యానివ్ హయూన్, డాక్టర్ షోటా మూసాయేవ్, అసఫ్ రజువాన్, ఓర్ పార్డిలోవ్‌లను జెరూసలేంలోని అధ్యక్ష భవనంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఇదిలా ఉండగా.. విమానంలో జరిగిన భయానక ఘటనను మచ్చర్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పంచుకున్నారు. ఇజ్రాయెల్ తదుపరి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి వేడుక జ్యోతిని వెలిగించాల్సిందిగా మచ్చర్‌ను నెతన్యాహు ఆహ్వానించారు.

## రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై సమావేశం

హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి గారు నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

## రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం: నాదెండ్ల మనోహర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు రూ. 20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూ, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన స్పష్టం చేశారు. పారదర్శక విధానాలు, పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మనోహర్ వివరించారు. గత వైసీపీ పాలనలో నెలకొన్న అనిశ్చితిని తొలగించి, పారిశ్రామిక వర్గాల్లో మళ్లీ భరోసా నింపడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం వైసీపీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడిందని మనోహర్ ఆరోపించారు. దీనివల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిని, ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో భయరహిత వాతావరణాన్ని నెలకొల్పిందని, శాంతిభద్రతలు, పౌర హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ రాజకీయ భవిష్యత్తుపై జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుతం ఆ పార్టీకి ఉన్న 11 అసెంబ్లీ స్థానాలు కూడా దక్కవని, వైసీపీ పతనం అనివార్యమని అన్నారు. ప్రజలు ఇప్పటికే గత పాలనను తిరస్కరించారని, సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవపై బలమైన విశ్వాసంతో ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# పరిగిలో వీధి కుక్కల స్వైరవిహారం భయంలో కాలనీవాసులు!




**లోకల్ గైడ్ పరిగి వికారాబాద్ జిల్లా బ్యూరో :** పరిగి పురపాలక పరిధిలోని తిరుమల రెసిడెన్షియల్ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువై, చిన్న పిల్లలపై విరుచుకుపడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవలే స్కూల్‌కు వెళ్తున్న ఒక చిన్నారిపై కుక్క దాడి చేయగా, నిన్న మరో బాలుడి గొంతు పట్టుకోవడంతో కాలనీవాసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. వరుసగా ఇటువంటి ఘటనలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి, వీధి కుక్కల బారి నుండి రక్షణ కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## రేగులగూడెం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి




**కారేపల్లి , (లోకల్ గైడ్ న్యూస్):** రేగులగూడెం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. పాఠశాలల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి సూచించారు. ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సామాజిక అవగాహనను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీసం రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బన్సీలాల్, ఉపాధ్యాయుడు షబ్బీర్,పంచాయతీ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న సర్పంచ్ హనుమంతరావు

### బొక్కలతండా ఎంపీపీఎస్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి మండలం భజ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కలతండా ఎంపీపీఎస్‌లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భజ్యతండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దసరా సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు వాంకుడోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ద్వారా వాటిని భావితరాలకు అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐకమత్యం, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. బతుకమ్మ సంబరాలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజని, మాలోత్ శాంతి, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యం.. పట్టభద్రులే టార్గెట్! మనీషా లక్ష్మీ

### సింగరేణిలో బీఆర్ఎస్ నాయకురాలు మనీషా లక్ష్మీ మదన్‌లాల్ పర్యటన




**సింగరేణి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్) :** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మీ మదన్‌లాల్ గురువారం సింగరేణి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన దరఖాస్తులను నింపించారు. పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ, రాకేష్‌రెడ్డి గెలుపునకు మద్దతు కూడగట్టే దిశగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు డొంకెన రవీందర్, ఉపసర్పంచ్ లాలు, సూర్యతండా మాజీ సర్పంచ్ జరుపుల అచ్చు, రావోజీ తండా మాజీ సర్పంచ్ మోహన్, మండల యువజన నాయకులు సోమందుల నాగరాజు, పేర్ని వెంకటేశ్వర్లు, జడల కళ్యాణ్, గుగులోత్ జిమ్మికీలాల్, పోకిలి యుగంధర్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పొడుగు హరీష్, భూక్య మధు, ధారావత్ రాకేష్, ధారావత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలులో తరుగు పేరుతో నష్టపోయిన రైతుల ఖాతాల్లో డబ్బులు తిరిగి జమ చేయాలి



**లోకల్ గైడ్ అక్టోబర్ 09 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ లో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కలెక్షన్ సెంటర్లను పెంచాలి గెలల కొనుగోలు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్ ఆయిల్ ఫామ్ గెలల అమ్మకాల్లో కాంట్రాక్టర్ రకరకాల కొర్రిల తో టన్నుకు 10 కిలోల చొప్పున కట్ చేయడంతో రైతు ఎంత నష్టపోయాడో తిరిగి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ఆయిల్ పెడ్ అధికారులను డిమాండ్ చేశారు కురవి మండలం కందికొండ ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు సెంటర్ ను సందర్శించిన సుధాకర్ రెడ్డి అక్కడి రైతులతో మాట్లాడిన సందర్భంగా మానుకోట జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్ద ఎత్తున కొనసాగుతుండగా గెలల కొనుగోలుకు తొర్రూర్,కశీదికొండ, కేసముద్రంలో ఏర్పాటు చేయగా మూడు కేంద్రాలకు ఒకరే కాంంట్రాక్టర్ గా ఉండడం, పచ్చిగా ఉన్నాయి, తరుగు వస్తుందని ఒక్కో టన్నుకు 10 కిలోల చొప్పున కట్ చేయడంతో ఇప్పటివరకు రైతులు దాదాపు 32 లక్షల రూపాయలు నష్టపోయారని దీనిపై ఆయిల్ ఫెడ్ అధికారులు విచారణ కొనసాగు తున్నప్పటికి త్వరితగతిన ముగించి తరుగు పేరుతో నష్టపోయిన రైతుల ఖాతాల్లో తిరిగి డబ్బులు జమ చేయాలని, మూడు సెంటర్లకు ఒక్కరే కలెక్షన్ ఇన్చార్జి ఉండడంతో రైతులకు పలు ఇబ్బందులు కలుగుతున్నందున కలెక్షన్ ఇంచార్జిలను పెంచాలని, 9600 ఎకరాల్లో ఇప్పటికే ఆయిల్ ఫామ్ సాగు కొనసాగుతుండగా ఇంకా పెద్ద ఎత్తున సాగుకు రైతులు మొగ్గు చూపడం వలన కలెక్షన్ కేంద్రాలను పెంచాలని, గోపాలగిరిలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆయిల్ ఫేడ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయాలని కోరారు కలెక్షన్ ఇంచార్జ్ కపిల్, రైతులు మల్లా రెడ్డి, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# 67,763 కొలువులు.. మిగిలిన ఖాళీలెన్ని

నియామకాల్లో పురోగతి అంటున్న ప్రభుత్వం..

మిగిలిన పోస్టులకు గడువు ఎప్పుడంటున్న నిరుద్యోగులు

నోటిఫికేషన్ నుంచి నియామక ఉత్తర్వుల వరకు టైమ్‌లైన్ కావాలి ।

శాఖల వారీగా ఖాళీల వివరాలు వెల్లడించాలని డిమాండ్

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ప్రభుత్వం పురోగతిని చాటుతోంది. ఇప్పటివరకు 67,763 పోస్టులను భర్తీ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. అయితే ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతలో మరో ప్రశ్న ముందుకొస్తోంది. ఇంకా ఎన్ని ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? వాటిలో ఎన్ని భర్తీ ప్రక్రియలో ఉన్నాయి? మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్లు ఎప్పుడు? నియామక ఉత్తర్వులు ఎప్పటిలోగా వస్తాయి? అన్నదానిపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాలని వారు కోరుతున్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశామని, నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.




### 67,763లో ఏముంది

2026--27 రాష్ట్ర బడ్జెట్ పత్రంలో కూడా ప్రభుత్వం ఇప్పటివరకు 67,763 మందికి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. అందులో ప్రస్తుత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేసిన పోస్టులతో పాటు, గత ప్రభుత్వ కాలంలో జారీ అయిన నోటిఫికేషన్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి భర్తీ చేసిన పోస్టులు కూడా ఉన్నట్లు బడ్జెట్ వివరించింది. అంటే 67,763 అనేది ఒకే సమయంలో జారీ చేసిన నోటిఫికేషన్ల సంఖ్య కాదు. వివిధ నోటిఫికేషన్ల ద్వారా జరిగిన ప్రత్యక్ష నియామకాలను కలిపిన సంఖ్య. ఈ అంశాన్ని స్పష్టంగా వివరించడం కూడా ప్రభుత్వానికి, ఉద్యోగార్థులకు ఉపయోగకరం. మార్చిలో అసెంబ్లీలో ఇచ్చిన ప్రభుత్వ సమాధానం ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ శాఖల్లో 31,798 ఖాళీల భర్తీకి 16 ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ కాగా, మొత్తం 67,763 పోస్టులు ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

### ‘కొలువుల పండుగ’తో కొత్త ఆశలు

2026 జనవరి 16న హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించిన ‘కొలువుల పండుగ’లో 25 శాఖలకు చెందిన 1,370 మంది +తీశీబజూ-××× అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇది ఉద్యోగార్థులకు సానుకూల సంకేతమే అయినప్పటికీ.. ‘రాబోయే రోజుల్లో’ అంటే ఎంత కాలం? అనే ప్రశ్న మాత్రం మిగిలే ఉంది. ఒక పోస్టుకు నోటిఫికేషన్ రావడం నుంచి అభ్యర్థి చేతికి నియామక ఉత్తర్వు వచ్చే వరకు పరీక్ష, ఫలితాలు, ధ్రువపత్రాల పరిశీలన, తుది ఎంపిక వంటి అనేక దశలు ఉంటాయి.

### పోలీసు కొలువులపైనా భారీ పోటీ

2026లో తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 7,437 పోస్టులను నోటిఫై చేసింది. ప్రస్తుతం బోర్డు వెబ్‌సైట్‌లో ౫× స్థాయి పోస్టులకు నవంబర్ 29న,౫జ స్థాయి పోస్టులకు డిసెంబర్ 20న ప్రిలిమినరీ రాత పరీక్షలకు తాత్కాలిక తేదీలు ప్రకటించింది. ఇది మరో విషయాన్ని స్పష్టం చేస్తోంది. నోటిఫికేషన్ తర్వాత పరీక్ష తేదీ వరకు కూడా అభ్యర్థులు నిర్దిష్ట క్యాలెండర్‌ను ఆశిస్తున్నారు. పరీక్ష తర్వాతి దశలకు కూడా ఇదే తరహా టైమ్‌లైన్ ఉంటే అనిశ్చితి తగ్గుతుంది.

### నిరుద్యోగుల అసలు డిమాండ్ ఇదే

ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందనే గణాంకంతో పాటు ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయనే పూర్తి లెక్కను కూడా ప్రజల ముందుంచాలని ఉద్యోగార్థులు కోరుతున్నారు.

### ప్రతి శాఖకు సంబంధించి---

మొత్తం మంజూరైన పోస్టులు ఎన్ని? ప్రస్తుతం ఖాళీగా ఉన్నవి ఎన్ని? భర్తీకి అనుమతి పొందినవి ఎన్ని? నోటిఫికేషన్లు జారీ చేసినవి ఎన్ని? పరీక్షలు పూర్తయినవి ఎన్ని? ఫలితాలు వెలువడినవి ఎన్ని? ధ్రువపత్రాల పరిశీలనలో ఉన్నవి ఎన్ని? తుది నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సినవి ఎన్ని? అనే వివరాలను ఒకే అధికారిక డ్యాష్‌బోర్డులో అందుబాటులో ఉంచాలని వారు సూచిస్తున్నారు. వయోపరిమితి దగ్గర్లో ఉన్నవారికి ప్రతి నెల కీలకమే నియామక ప్రక్రియలో జాప్యం సాధారణ పరిపాలనా సమస్యగా కనిపించినా.. అభ్యర్థులకు మాత్రం దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా వయోపరిమితికి దగ్గరలో ఉన్న అభ్యర్థులకు ఒక నోటిఫికేషన్ ఆలస్యం కావడం తదుపరి అవకాశాన్ని కోల్పోయే పరిస్థితికి దారితీయవచ్చు. అందుకే ఉద్యోగ నోటిఫికేషన్ మాత్రమే కాదు.. నియామక ఉత్తర్వు వరకు మొత్తం ప్రక్రియకు గడువు ఉండాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ క్యాలెండర్‌తో పాటు నియామక క్యాలెండర్ ప్రభుత్వం గతంలో ఉద్యోగ క్యాలెండర్ అంశాన్ని ప్రస్తావించింది. అయితే అభ్యర్థులకు ఇప్పుడు మరో అవసరం ఉంది. ఏ పోస్టుకు ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందనే దానితో పాటు.. ఎప్పటికి నియామకం పూర్తవుతుందో చెప్పే ‘నియామక క్యాలెండర్’ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒక నోటిఫికేషన్ విడుదలైన వెంటనే పరీక్ష, ఫలితం, ధ్రువపత్రాల పరిశీలన, తుది ఎంపిక, నియామక ఉత్తర్వులకు అంచనా తేదీలను ప్రకటిస్తే అభ్యర్థులు తమ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోగలరు.

### ప్రభుత్వం ముందున్న ప్రశ్నలు

1. రాష్ట్రంలో ప్రస్తుతం శాఖల వారీగా మొత్తం ఖాళీలు ఎన్ని? 2. 67,763 నియామకాల పూర్తి శాఖల వారీ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతారా? 3. ఇప్పటికే నోటిఫికేషన్ పొందిన పోస్టుల్లో ఎన్ని నియామకాలు పూర్తయ్యాయి? 4. పరీక్షలు పూర్తయిన నియామకాల్లో ఎన్ని తుది ఎంపిక దశలో ఉన్నాయి? 5. ప్రతి నోటిఫికేషన్‌కు నియామక ఉత్తర్వుల లక్ష్య తేదీని ప్రకటిస్తారా? 6. గడువు దాటిన నియామకాలపై కారణాలు, కొత్త గడువును అధికారికంగా వెల్లడిస్తారా? 7. శాఖల వారీగా రియల్‌టైమ్ నియామక డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేస్తారా?సంఖ్య కాదు.. నియామకమే అసలు ఫలితం 67,763 నియామకాలు ప్రభుత్వానికి ముఖ్యమైన పురోగతి గణాంకం. అయితే ఉద్యోగార్థికి అంతిమ ప్రశ్న ‘ఇంకా ఎన్ని?’ అన్నదే. ప్రభుత్వం ఖాళీల పూర్తి లెక్క, నోటిఫికేషన్ల స్థితి, పరీక్షలు--ఫలితాలు--వెరిఫికేషన్ దశలు, తుది నియామకాలకు గడువులతో కూడిన సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తే పారదర్శకత పెరుగుతుంది. నోటిఫికేషన్ ఒక ప్రారంభం మాత్రమే.. నియామక ఉత్తర్వు చేతికి రావడమే ఉద్యోగార్థికి అసలు ఫలితం. అందుకే ఇకపై ‘ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశాం?’ అనే లెక్కతో పాటు ‘మిగిలిన ఉద్యోగాలు ఎప్పటికి భర్తీ చేస్తాం?’ అనే సమాధానం కూడా ప్రభుత్వం ఇవ్వాల్సిన సమయం వచ్చింది.

బిబి వనం రామకృష్ణ ,
మేడ్చల్ జిల్లా ప్రతినిధి.

# తెలంగాణ సాంస్కృతిక శిఖరం.. తంగేడు, గునుగు పూల సోయగం.. బతుకమ్మ!

ప్రకృతిని పూజిస్తూ.. పుడమి తల్లిని కొలుస్తూ.. ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటే అపురూప పూల పండుగప్రత్యేక కథనం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణ నేలపై పూలు పూస్తే.. ప్రకృతి పరవశిస్తుంది! చెరువులు నిండితే.. పల్లెలు పులకరిస్తాయి! ఆడపడుచుల గొంతుల్లో జానపద గీతాలు పలికితే.. పుడమి తల్లి సైతం పండుగ చేసుకుంటుంది! ప్రకృతితో మమేకమై, పూలనే దైవంగా కొలుస్తూ, మహిళల ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పే అపురూపమైన పండుగే బతుకమ్మ. ఇది కేవలం పూలను పేర్చి ఆడుకునే వేడుక మాత్రమే కాదు.. తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే సాంస్కృతిక వైభవం! తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు ప్రతీక.. ఆడపడుచుల ఆత్మగౌరవానికి చిరునామా.. పల్లె సంస్కృతికి ప్రాణప్రదమైన పూల సంబరం!

పూలలో ప్రకృతి.. పాటల్లో తెలంగాణ.. అడుగడుగునా ఆనందం!

వర్షాకాలం ముగింపు దశకు చేరుకుని, చెరువులు జలకళతో ఉట్టిపడుతూ, పచ్చని ప్రకృతి రంగురంగుల పూలతో సింగారించుకునే వేళ తెలంగాణలో బతుకమ్మ సందడి మొదలవుతుంది. పొలాల గట్లపై, చెరువుల పరిసరాల్లో విరబూసే తంగేడు, గునుగు, గుమ్మడి తదితర పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేస్తారు. పసుపు, గులాబీ, తెలుపు, ఎరుపు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రకృతి ఒడిలో విరిసిన రంగుల హరివిల్లులా కనువిందు చేస్తాయి.సాయంత్రం వేళ మహిళలు, యువతులు కొత్త చీరలు ధరించి, బతుకమ్మల చుట్టూ వలయాకారంగా నిలబడి, చప్పట్లు కొడుతూ లయబద్ధంగా పాటలు పాడుతుంటే ఆ దృశ్యం చూడముచ్చటగా ఉంటుంది. ఆ పాటల్లో అమ్మతనం ఉంటుంది.. ఆచార సంప్రదాయాల పరిమళం ఉంటుంది.. పల్లె జీవితపు మాధుర్యం ఉంటుంది.. కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలనే ఆకాంక్ష కనిపిస్తుంది. అందుకే బతుకమ్మ తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది.

### వెయ్యేళ్లకు పైగా చారిత్రక నేపథ్యం!

బతుకమ్మ పండుగ ఆవిర్భావానికి సంబంధించి సుమారు వెయ్యి సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందని చెబుతారు. ఈ పండుగ వెనుక అనేక చారిత్రక కథనాలు, జానపద విశ్వాసాలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వేములవాడ చాళుక్యుల కాలానికి సంబంధించిన కథనం, కాకతీయుల చెరువుల సంస్కృతితో ముడిపడిన విశ్వాసం ప్రముఖంగా వినిపిస్తాయి. వేములవాడ చాళుక్యుల కథనం: ఒక ప్రసిద్ధ జానపద కథనం ప్రకారం, వేములవాడ రాజరాజేశ్వర ఆలయంతో ముడిపడిన చారిత్రక పరిణామాల నేపథ్యంలో పార్వతీదేవిని స్థానిక ప్రజలు బృహదమ్మగా భావించి ఆరాధించేవారని చెబుతారు. అమ్మవారిని ఊరడిస్తూ, తమ భక్తిని, భావోద్వేగాలను వ్యక్తపరుస ్తూ పూలను పేర్చి పూజించే సంప్రదాయం క్రమంగా బతుకమ్మ వేడుకగా రూపుదిద్దుకుందని ఒక నమ్మకం. కాకతీయుల చెరువుల సంస్కృతి: మరో కథనం కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన చెరువుల నిర్మాణ సంప్రదాయంతో ముడిపడి ఉంది. వ్యవసాయానికి, ప్రజల జీవనాధారానికి చెరువులు ఎంతో కీలకంగా ఉండేవి. చెరువుల గట్లపై సహజంగా పూసే తంగేడు, గునుగు వంటి పూలను సేకరించి, వాటితో బతుకమ్మను పేర్చి, నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు.ఈ కథనాలన్నింటిలోనూ ప్రకృతిపై ప్రేమ, మాతృశక్తిపై భక్తి, సమాజ శ్రేయస్సుపై ఆకాంక్ష అనే మూడు ప్రధాన భావాలు కనిపిస్తాయి.

### ‘బతుకమ్మ’ అంటే బతుకునిచ్చే అమ్మ!

‘బతుకమ్మ’ అనే పేరులోనే ఒక గొప్ప సందేశం దాగి ఉంది. బతుకు ప్రసాదించే తల్లిగా గౌరమ్మను భావిస్తూ మహిళలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమయ్యే ఈ తొమ్మిది రోజుల పూల పండుగలో ప్రతి రోజుకూ ప్రత్యేకత ఉంది. ఒక్కో రోజు ఒక్కో పేరుతో బతుకమ్మను పూజిస్తూ, సంప్రదాయ నైవేద్యాలను సమర్పిస్తారు.



### తొమ్మిది రోజులు.. తొమ్మిది రూపాలు.. అంతులేని సంబరం!

బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులకూ ప్రత్యేకమైన పేర్లు, ఆచారాలు, నైవేద్యాలు ఉన్నాయి. ప్రాంతీయ సంప్రదాయాలను బట్టి కొన్ని ఆచారాల్లో స్వల్ప తేడాలు కనిపించినప్పటికీ, పండుగలోని భక్తి, ఆనందం, ఆత్మీయత మాత్రం ఒకేలా ఉంటాయి.- మొదటి రోజు -- ఎంగిలిపూల బతుకమ్మ: పూలను పేర్చి అమ్మవారిని పూజిస్తూ సంబరాలకు శ్రీకారం చుడతారు. - రెండో రోజు -- అటుకుల బతుకమ్మ: అటుకులను నైవేద్యంగా సమర్పిస్తారు.- మూడో రోజు -- ముద్దపప్పు బతుకమ్మ: ముద్దపప్పుతో అమ్మవారిని ఆరాధిస్తారు. - నాలుగో రోజు -- నానబియ్యం బతుకమ్మ: నానబెట్టిన బియ్యాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు.- ఐదో రోజు -- అట్ల బతుకమ్మ: అట్లను తయారు చేసి అమ్మవారికి నివేదిస్తారు.- ఆరో రోజు -- అలిగిన బతుకమ్మ: ప్రత్యేకమైన ఆచారాలతో ఈ రోజును జరుపుకుంటారు. - ఏడో రోజు -- వేపకాయల బతుకమ్మ: వేపకాయల ఆకారంలో తయారుచేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం ఉంది.- ఎనిమిదో రోజు -- వెన్నముద్దల బతుకమ్మ: వెన్నతో కూడిన నైవేద్యాలతో అమ్మవారిని పూజిస్తారు.- తొమ్మిదో రోజు -- సద్దుల బతుకమ్మ: పండుగలో అత్యంత వైభవంగా జరిగే ఈ రోజున వివిధ రకాల సద్దులను నైవేద్యంగా సమర్పించి, బతుకమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేస్తారు.తొమ్మిది రోజుల పాటు పుట్టింటికి చేరిన ఆడపడుచులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఒకచోట చేరి పాడుతూ, ఆడుతూ జరుపుకునే ఈ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

### పూల పండుగలో దాగిన పర్యావరణ సందేశం!

బతుకమ్మ కేవలం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుక మాత్రమే కాదు.. ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశాన్ని అందించే పండుగ కూడా. సాధారణంగా బతుకమ్మను అలంకరించేందుకు స్థానికంగా లభించే సహజసిద్ధమైన పూలను ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు వంటి పూలు తెలంగాణ ప్రకృతి వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి.వర్షాకాలం చివర్లో ప్రకృతిలో విరివిగా లభించే పూలను సేకరించి, వాటితో పండుగ జరుపుకోవడం మనిషికి ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంది. పూలను నీటిలో నిమజ్జనం చేసే ఆచారం కూడా నీటి వనరులతో ప్రజలకు ఉన్న సంప్రదాయ సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే చెరువుల నీటి నాణ్యతను కాపాడాలంటే పూలతో పాటు ప్లాస్టిక్, థర్మాకోల్, రసాయన రంగులు, ఇతర వ్యర్థాలను నీటిలో వేయకుండా జాగ్రత్తపడాలి. సహజ పూలతో బతుకమ్మను తయారు చేయడం, నిమజ్జనం అనంతరం పూల వ్యర్థాలను తొలగించడం ద్వారా పండుగ స్ఫూర్తిని పర్యావరణ పరిరక్షణతో ముడిపెట్టవచ్చు.

### మహిళల ఐక్యతకు.. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక!

బతుకమ్మ సంబరాల్లో కులమతాలు, వర్గాలు, వయసుల భేదాలు మరుగునపడతాయి. అందరూ ఒకే వలయంలో నిలబడి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంబరాల్లో పాల్గొంటారు. ఈ సమిష్టి వేడుక మహిళల్లో ఐక్యతను, పరస్పర అనుబంధాన్ని, సామాజిక సౌభ్రా తృత్వాన్ని పెంపొం దిస్తుంది. తరతరాలుగా మౌఖిక సంప్రదాయాల ద్వారా కొనసాగుతున్న బతుకమ్మ పాటల్లో తెలంగాణ చరిత్ర, జానపద జీవితం, కుటుంబ బంధాలు, ప్రకృతి సౌందర్యం, మహిళల అనుభవాలు ప్రతిధ్వనిస్తాయి. ఒక తరం నుంచి మరో తరానికి సంప్రదాయాలను అందించే సాంస్కృతిక వారధిగా బతుకమ్మ నిలుస్తోంది.2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం బతుకమ్మకు రాష్ట్ర పండుగగా అధికారిక గుర్తింపు లభించడంతో ఈ సంబరా లుమరిం తవిస్తృ తంగాని ర్వహించబడుతున్నాయి. తెలంగాణలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు సైతం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ తమ మూలాలను, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు.

### ముగింపు.. పూలలో పండుగ కాదు.. పూలే తెలంగాణ ప్రాణం!

బతుకమ్మ అంటే పూలతో పేర్చిన అందమైన అల్లిక మాత్రమే కాదు.. అది తెలంగాణ మట్టిలోని మమకారం! పల్లెల్లోని పచ్చదనం! చెరువుల్లోని జలకళ! మహిళల మనసుల్లోని ఆనందం! కుటుంబాల మధ్య అనుబంధం! ప్రకృతిని దైవంగా భావించే మన సంస్కృతికి ప్రతిరూపం!తంగేడు పూల పసుపు వర్ణంలో సూర్యకాంతి కనిపిస్తుంది.. గునుగు పూల అందంలో ప్రకృతి వైవిధ్యం కనిపిస్తుంది.. బతుకమ్మ చుట్టూ తిరిగే మహిళల అడుగుల్లో ఐక్యత కనిపిస్తుంది.. వారి పాటల్లో తెలంగాణ చరిత్ర వినిపిస్తుంది.ప్రపంచం ఎంత ఆధునికమైనా, జీవనశైలి ఎంత మారినా, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసే బతుకమ్మ పండుగ తన ప్రత్యేకతను ఎప్పటికీ కోల్పోదు. తెలంగాణ సంస్కృతికి కిరీటంలా, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకలా, ప్రకృతి ప్రేమకు నిలువెత్తు నిదర్శనంగా బతుకమ్మ ఎల్లకాలం విరాజిల్లాలి!

తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు!

డాక్టర్ కె. సుధారాణి

నేషనల్ యూత్ అవార్డు గ్రహీత

సామాజిక సేవా కార్యకర్త, హైదరాబాద్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## గాయత్రీ విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు..

# తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన వేడుకలు





**పెద్దపల్లి జిల్లా: అక్టోబర్, 9:(లోకల్ గైడ్ ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పరిధిలోని గాయత్రీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవనశైలికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, మన పండుగల ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలను పూజించే గొప్ప సంప్రదాయమైన బతుకమ్మ పండుగ ప్రకృతి పరిరక్షణ, మహిళల ఐక్యత, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. విద్యతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవం, సామాజిక స్పృహ పెంపొందించేందుకు గాయత్రీ విద్యాసంస్థలు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, సంప్రదాయబద్ధమైన ప్రదర్శనలు వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తూ, విద్యార్థుల్లో మన పండుగల పట్ల మమకారాన్ని పెంపొందించిన గాయత్రీ విద్యాసంస్థల ముందస్తు బతుకమ్మ సంబరాలు ఆహ్లాదకరంగా ముగిశాయి.

## 24వ వార్డులో సీసీ కెమెరాల ప్రారంభం

### ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం: కౌన్సిలర్ కొట్టే స్వరూప



**పెద్దపల్లి: అక్టోబర్, 9:( లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ కొట్టే స్వరూప ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడం, దొంగతనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన భద్రత కల్పించవచ్చని తెలిపారు. వార్డు అభివృద్ధితో పాటు ప్రజల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావుకు కౌన్సిలర్ కొట్టే స్వరూప కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 24వ వార్డులో భద్రతా చర్యలకు మరింత ప్రాధాన్యత చేకూరనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తడి, పొడి చెత్తను క్రమం తప్పకుండా వేరు చేయాలి

### శానిటేషన్ ఇంచార్జ్ లచ్చి రామ్



**గండిపేట, అక్టోబర్ 09 లోకల్ గైడ్ :** తడి, పొడి చెత్తాను క్రమం తప్పకుండా వేరు వేరు చేసి చెత్త తరలింపు ఆటో వేయాలని నార్సింగి సర్కిల్ శానిటేషన్ ఇంచార్జ్ లచ్చి రామ్ అవగాహన కల్పించారు. శుక్రవారం నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నో బిన్, నో ట్రేడ్ వ్యాపారస్తులకు ఇంచార్జ్ లచ్చి రామ్ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులు ఏర్పాటు చేసుకోవాలని, హానికర చెత్తను ఇతర చెత్తతో కలపకుండా వేరుగా నిర్వహించాలని సూచించారు.పొడి చెత్త ద్వారా రీసైక్లింగ్ గా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మీ ఇంటి పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ, చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని వ్యాపారస్తులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కళతప్పే కృష్ణమ్మ

కురసాయే గంగమ్మ
కదిలే నీ ప్రవాహం
కనుచూపుకు దూరమాయే.
కురిచే ఆ చినుకు
కన్నీటి చుక్కాయే
ఎల్నినో ఏనినో
ఎటుబోయినో ఈ వానో..
బోరెండే బాఏండే
భూతల్లి నోరెండే
నారెండే,నాటెండే
నడిమధ్యలో పంటెండే...
గట్టెండే, కుంటెండే
కంఠంలో ఉటెండే
తూర్పు,ఉత్తరాలు
తెగిపారే జలాలు...
దరిద్రమేదొ వచ్చినట్టు
దక్షిణాన కొలిమాయే
భూహద్దులు పెట్టినట్టు
భారీష్ పడుతుండే.
ఎండి ఎల్కలపడి వ్యవసం
ఏడ్చింది రైతాంగం
నా ఊరు,నా పల్లె
నీ కేంత కష్టం.

రచన:-జిల్లేపల్లి ఉపేందర్. ( ఎం ఎస్ డబ్ల్యూ, ఎం ఏ, బి ఈ డి.).



# చేగువేరా స్ఫూర్తితో మతోన్మాదంపై పోరు, ఉపాధి హక్కు కోసం ఉద్యమం తప్పదు

### జిల్లా నాయకులు మహమ్మద్ రజాక్



**లోకల్ గైడ్ అక్టోబర్ 09 :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ళ జగన్నాథ భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవ వీరుడు, క్యూబా విప్లవ నాయకుడు కామ్రేడ్ ఏర్నెస్టో చేగువేరా 58వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జోహార్లు అర్పించి, విప్లవ నినాదాలతో నివాళి అర్పించారు ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు రజాక్ మాట్లాడుతూ “చేగువేరా అంటే ఒక వ్యక్తి పేరు కాదు, అది ఒక త్యాగానికి, పోరాటానికి, ప్రపంచ మానవ విముక్తికి ప్రతీక. అర్జెంటీనాలో డాక్టర్ గా పుట్టి, మోటార్ సైకిల్ పై లాటిన్ అమెరికా అంతా తిరిగి పేదల కష్టాలను కళ్ళారా చూసిన చేగువేరా, తన సుఖవంతమైన జీవితాన్ని వదిలి ఫిడెల్ కాస్ట్రో తో కలిసి క్యూబా విప్లవంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు. నేటి యువతకు ఆయన జీవితం ఒక సజీవ పాఠం నేడు మన దేశంలో పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది.బీజేపీ -ఆర్ఎస్ఎస్ శక్తులు మతం పేరుతో ప్రజలను విడగొడుతున్నాయి. రెండు వర్గాల మధ్య చిచ్చు పెడుతూ, అసలు సమస్యలైన ఉద్యోగాలు, ధరల పెరుగుదల నుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయి. చేగువేరా చెప్పినట్టుగా మనుషుల మధ్య మతం గోడలు కట్టే ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఐక్యంగా పోరాడాలి. ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు పెద్ద హామీ ఇచ్చారు. 11 సంవత్సరాలు అయింది. లెక్క ప్రకారం 22 కోట్ల ఉద్యోగాలు రావాలి. కానీ ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ, రైల్వే, ఆర్మీ లాంటి వాటిలో ఖాళీలను భర్తీ చేయకుండా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఇది యువతను మోసం చేయడమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు నెలకు రూ.4000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు అమలు చేయలేదు. వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలి. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షలకు పైగా ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి. అందుకే చేగువేరా ఇచ్చిన స్ఫూర్తితో, ఉపాధి కల్పనకై, మతోన్మాదానికి వ్యతిరేకంగా' ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి రూ.4000 అమలు చేయాలి. డిమాండ్ చేశారు లేనియెడల డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతను సమీకరించి తీవ్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఖ+ఖా జిల్లా కార్యదర్శి యమగాని వెంకన్న వంకాయల గోపీచంద్, పాటిసారయ్య గుణగంటి సతీష్, కోయిల అశోక్, కొప్పుల వెంకన్న, బుర్ర కార్తీక్, మొగుళ్ళ యాకన్న, తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం






**లోకల్ గైడ్మహబూబాబాద్ అక్టోబర్ 09 :** మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ తెలంగాణ ఎసెన్స్ మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈకార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దూదికట్ల సత్యం అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు , కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బగా దూదికట్ల సత్యం మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమైందని అన్నారు. ఈఅంశంపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు 1992నుండి ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య ప్రతియేటా అక్టోబర్ 10వ. తేదీన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. క్షణం తీరికలేని ఈ ఆధునిక కంప్యూటర్ యుగంలో వయసు బేధం లేకుండా ప్రతిఒక్కరూ మానసికాందోళనకు గురవుతున్నారని వాపోయారు. జీవన వ్యయం, పోటీతత్వానికి తోడు దుర్వ్యసనాలకు లోనై మానసికంగా క్రుంగి పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. వత్తిడి, నిరాశనిస్పృహలకు లోనైనప్పుడు మనల్ని ప్రేమించే వ్యక్తులతో సమస్యను పంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా మానసికం ప్రశాంతత, జీవితానికి భరోసా కలుగుతుందని అన్నాడు. మనిషి శారీరకంగా ఎంత దృడంగా ఉన్నప్పటికీనీ మానసిక ఆరోగ్యమే జీవితాన్ని ఆత్మవిశ్వాసం వైపు నడిపిస్తుందన్నాడు. అచంచలమైన మనస్సును ఎప్పుడూ మన ఆధీనంలోనే ఉండాలన్నారు. తద్వారా మనస్సు మస్తీష్కంలో గూడుకట్టుకున్న చెడు ఆలోచనలవైపు పయనించదన్నాడు. మానసికాందోళనలో వున్నవారికి ఒక మంచిమాట, ధైర్యాన్ని అందించడం ద్వారా వారి మనస్సు తేలిక పడుతుందన్నారు. ఆరోగ్యకరమైన మనస్సులు, బలమైన వ్యక్తులు, ఆనందకరమైన సమాజం కోసం మనందరం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రోటేరియన్ బిక్కి వెంకటేశ్వర్లు , వల్లాల రమేష్ కళాశాల అధ్యాపకు బృందంతో పాటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు. దూదికట్ల సత్యం అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు,.కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బగా దూదికట్ల సత్యం మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమైందని అన్నారు. ఈఅంశంపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు 1992నుండి ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య ప్రతియేటా అక్టోబర్ 10వ. తేదీన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. క్షణం తీరికలేని ఈ ఆధునిక కంప్యూటర్ యుగంలో వయసు బేధం లేకుండా ప్రతిఒక్కరూ మానసికాందోళనకు గురవుతున్నారని వాపోయారు. జీవన వ్యయం, పోటీతత్వానికి తోడు దుర్వ్యసనాలకు లోనై మానసికంగా క్రుంగి పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. వత్తిడి, నిరాశనిస్పృహలకు లోనైనప్పుడు మనల్ని ప్రేమించే వ్యక్తులతో సమస్యను పంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా మానసికం ప్రశాంతత, జీవితానికి భరోసా కలుగుతుందని అన్నాడు. మనిషి శారీరకంగా ఎంత దృడంగా ఉన్నప్పటికీనీ మానసిక ఆరోగ్యమే జీవితాన్ని ఆత్మవిశ్వాసం వైపు నడిపిస్తుందన్నాడు. అచంచలమైన మనస్సును ఎప్పుడూ మన ఆధీనంలోనే ఉండాలన్నారు. తద్వారా మనస్సు మస్తీష్కంలో గూడుకట్టుకున్న చెడు ఆలోచనలవైపు పయనించదన్నాడు. మానసికాందోళనలో వున్నవారికి ఒక మంచిమాట, ధైర్యాన్ని అందించడం ద్వారా వారి మనస్సు తేలిక పడుతుందన్నారు. ఆరోగ్యకరమైన మనస్సులు, బలమైన వ్యక్తులు, ఆనందకరమైన సమాజం కోసం మనందరం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రోటేరియన్ బిక్కి వెంకటేశ్వర్లు. వల్లాల రమేష్ కళాశాల అధ్యాపకు బృందంతో పాటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీ నుంచి పీజీ వరకు యోగ విద్యను పాఠ్యాంశంగా గుర్తించాలి

**జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశానికి శ్రీకారం..**

**భవిష్యత్ తరాలకు బ్రహ్మజ్ఞాన యోగ విద్య అందించడమే లక్ష్యం**




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** యోగ విద్యను కేజీ నుంచి పీజీ వరకు విద్యా పాఠ్యాంశంగా ప్రవేశపెట్టడంతో పాటు ధ్యాన విద్య, బ్రహ్మవిద్య ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలనే మహాసంకల్పంతో జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమాలోచన వేదికను ఏర్పాటు చేయనున్నట్లు సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. శ్రీ జ్ఞానానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిసర ప్రాంతాల్లోని ఆధ్యాత్మిక సాధకులతో పాటు తెలంగాణ రాష్ట్రం, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు, యువత, విద్యార్థులు ఈ మహత్తర సంకల్పంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు భారతీయ యోగ సంప్రదాయాల గొప్పతనాన్ని అందించడంతో పాటు యోగ, ధ్యాన విద్యలను శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానం చేయాలన్నది ఈవేది కప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందుకోసం విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో పరిశోధనలు చేపట్టి, యోగ విద్యకు విద్యా వ్యవస్థలో తగిన గుర్తింపు లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలనిసంకల్పించినట్లు తెలిపారు.యోగ విద్యతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంయోగ విద్య ప్రతి విద్యార్థికి.. ధ్యాన విద్య ప్రతి మనసుకు.. బ్రహ్మవిద్య ప్రతి జీవితానికి..” అనే నినాదంతో యోగ విద్యను ప్రజలకు చేరువ చేయాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో యోగ శిక్షకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు.సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో ధ్యాన విద్య, యోగ విద్య, బ్రహ్మవిద్య తరగతులను ప్రారంభించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా సంప్రదాయ యోగ జ్ఞానాన్ని భావితరాలకు అందించడంతో పాటు ఆధ్యాత్మిక, విద్యా రంగాల్లో అవగాహన పెంపొందించాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు.అక్టోబర్ 11న జాతీయస్థాయి సమాలోచన ఈ నెల 11వ తేదీన ఆదివారం నవాబుపేట గ్రామంలోని సత్యం ట్రెడిషనల్ ఆశ్రమంలో జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమాలోచన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యోగ విద్యాభివృద్ధి, బ్రహ్మజ్ఞాన ప్రచారం, విద్యా వ్యవస్థలో యోగకు గుర్తింపు, శాస్త్రీయ పరిశోధనల ప్రోత్సాహం వంటి అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు.ఈ మహాసంకల్ప కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు, యోగ సాధకులు, విద్యావేత్తలు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆశ్రమ నిర్వాహకులువిజ్ఞప్తిచేశారు.కార్యక్రమవివరాలు: తేదీ: 11-10-2026వేదిక: సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమం, నవాబుపేట గ్రామం, అంబర్‌పేట పోస్ట్, కడెం మండలం, నిర్మల్ జిల్లా.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9915576619, 9550389992, 8985155738. ప్రజలందరికీ ఆహ్వానం: యోగ విద్య, ధ్యాన విద్య, బ్రహ్మవిద్య అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ జాతీయస్థాయి మహాసంకల్పంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

## కొందుర్గ్ స్కాన్ ఐరన్ కంపెనీ లో ప్రమాదం లో వలస కూలీ మృతి...

### హైడ్రా క్రేన్ నడుపు తుండగా ప్రమాదం,మృతుడు బాల్ కిషన్ కోదార్,మధ్యప్రదేశ్ గా గుర్తింపు..



**లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్ :** కొందుర్గ్ గ్రామ శివారులో గల స్కాన్ ఇరాన్ కంపెనీలో ఈ రోజు 8.30 సమయంలో,జరిగిన హైడ్రా క్రేన్ ప్రమాదంలో బాల్ కిషన్ కోదార్,అనే వ్యక్తి మృతి చెందాడు. అతని వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి కూలీ, స్వస్థలం పన్నా జిల్లా, మధ్యప్రదేశ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.టిఎస్ 08 హెచ్ఈ7659 నంబర్ గల హైడ్రా క్రేన్‌ను నడుపుతున్న అమిత్ కుమార్ డ్రైవర్ క్రేన్‌ను నిర్లక్ష్యంగా నడిపి మృతుడి పైకి ఎక్కించడం వల్ల ప్రమాదంలో మరణించినట్లు గుర్తించారు,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్,కి తరలించి మృతుడి అత్త రాంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు కొందుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఎస్,వర ప్రసాద్ మీడియాకు తెలిపారు..

## పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలి

### తల్లాడలో పట్టభద్రులకు అవగాహన కల్పించిన మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి




**తల్లాడ. అక్టోబర్. 9: లోకల్ గైడ్,:** రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడ పార్టీ కార్యాలయంలో పలువురు పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటు చేర్పుపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు నవంబర్ నుండి నిరుద్యోగ భృతి లక్ష లోపు ఇచ్చే విధంగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. పట్టభద్రులందరూ ఆలోచించి అనుభవం కలిగిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రుల ఓట్లను నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి మండల ఉపాధ్యక్షుడు తాళ్ల జోసెఫ్, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, నాయకులు కోడూరు రాము, యుగంధర్, బోడ నాగేశ్వరావు, దామవరపు కన్నయ్య,పట్టభద్రుల ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలి!

పెద్దగోపతి, అనంతారం, బోట్లకుంట సమస్యలపై ఏఈకి ఊటుకూరి రంజిత్ వినతి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9: లోకల్ గైడ్:** కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దగోపతి, అనంతారం, బోట్లకుంట గ్రామాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెద్దగోపతి గ్రామంలోని ప్రధాన విద్యుత్ లైన్‌ను గ్రామం వెలుపలికి మార్చాలని, ఆర్‌సీఎం చర్చి వద్ద కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తకుండా అవసరమైన కొత్త డీటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు ఊటుకూరి రంజిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాటి వెంకటేశ్వర్లు, ఉసికెల చిరంజీవి, నక్క వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాల కల్పనకు ప్రభుత్వ భూమి పరిశీలన



**సత్తుపల్లి, అక్టోబర్ 9: లోకల్ గైడ్:** సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, గౌరీగూడెం గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు శుక్రవారం తహసీల్దార్‌తో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. సిద్ధారం రెవెన్యూ పరిధిలోని ఏనుగుట్ట భూమిని అర్హులైన నిరుపేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి, అక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు వినియోగించే అవకాశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇళ్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలాలు అందించి, వారు సొంత ఇంటిని నిర్మించుకోవాలనే కలను సాకారం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యతండా పాఠశాలలో బతుకమ్మ వైభవం.. విద్యార్థులతో కలిసి నృత్యం చేసిన ఎంపీవో!

మల్లెల రవీంద్ర ప్రసాద్‌తో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు సూర్యతండా ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ సందడి చేశారు. విద్యార్థులతో కలిసిమెలిసి వేడుకల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఎంపీవో స్వయంగా విద్యార్థులతో కలిసి నృత్యం చేయడంతో వేడుకల్లో మరింత ఉత్సాహం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని ఈ వేడుకలు చాటిచెప్పాయి. పాఠశాలల్లో పండుగలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హార్ష్య, గ్రామస్తులు హరియా నాయక్, రాజేష్, నరేష్, ఉపాధ్యాయులు వీరన్న, సుజాత, విజయకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త కమల, యువకులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదంపై సమరమే చేగువేరాకు నిజమైన నివాళి

చేగువేరా ఆశయాలను కొనసాగించాలి..

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు పిలుపు



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** ప్రపంచ విప్లవకారుడు, యువతకు స్ఫూర్తిప్రదాత చేగువేరా 59వ వర్ధంతిని సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అన్యాయం, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చేగువేరా ప్రపంచ విప్లవ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. క్యూబా విప్లవంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, అంతర్జాతీయ వేదికలపై అమెరికా సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకిస్తూ తన జీవితాన్ని పోరాటాలకు అంకితం చేశారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు, సహజ వనరులను దోచుకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తోందని నాగేశ్వరరావు విమర్శించారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు, ఇతర దేశాలపై సుంకాల విధింపు, హెచ్-1బీ వీసాదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆధిపత్య ధోరణులకు నిదర్శనమని అన్నారు. సామ్రాజ్యవాదం వల్ల కలిగే ప్రమాదాలను చేగువేరా దశాబ్దాల క్రితమే గుర్తించి, దానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారని వివరించారు. బొలీవియాలో చేగువేరాను హత్య చేసినప్పటికీ, ఆయన ఆశయాలను మాత్రం అణచివేయలేకపోయారని నాగేశ్వరరావు అన్నారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలకు చేగువేరా జీవితం, పోరాటం స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. చేగువేరా ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు కేశగాని ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు చల్ల మల్లమ్మ, నాయకులు జి. శ్రీను, ఎస్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లగుంపు పాఠశాలలో బతుకమ్మ కోలాహలం.. ఆటపాటలతో హోరెత్తిన వేడుకలు

ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా వీరునాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లుల ఉత్సాహభరిత సంబరాలు



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** మోకాళ్లగుంపు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా వీరునాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు, డీజే సంగీతం మధ్య విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల తల్లులు సైతం కార్యక్రమానికి హాజరై ఆటపాటల్లో పాల్గొని నృత్యాలు చేయడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. విద్యార్థులు, తల్లులు కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని, పండుగల విశిష్టతను తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వేడుకల అనంతరం సమీపంలోని వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయుడు బానోత్ మంగీలాల్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మూతి అనూష, కోర్స చంటి, అఖిల, భవానీకుమారి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

-- బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్

వరి పంటలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నాలుగు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడి: బీజేపీ హెచ్చరిక





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం: రైతుల విజ్ఞప్తి మేరకు కేశంపేట మండలంలోని కొత్తపేట, సంతపూర్, నిర్దేవెల్లి గ్రామాల్లో వరి పంటలను బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వరి పంటల దుస్థితిని పరిశీలించగా అనేక ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

### వరి పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరతతో రైతుల్లో ఆందోళన

ప్రస్తుతం వరి పంటలు కీలకమైన దశలో ఉన్నాయని, గింజ గట్టిపడే సమయంలో నీరు అందకపోతే పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము పరిశీలించిన సుమారు 100 ఎకరాల వరి పంటలో దాదాపు 50 ఎకరాలకు మాత్రమే కొంతమేర నీరు అందుబాటులో ఉందని, మిగిలిన 50 ఎకరాల్లో నీటి కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. అందులో సుమారు 15 ఎకరాల పంట ఇప్పటికే ఎండిపోయే దశకు చేరుకుందని పేర్కొన్నారు.ఇదే పరిస్థితి మరో 15 నుంచి 20 రోజుల పాటు కొనసాగితే రైతులు పూర్తిస్థాయిలో పంట నష్టపోయే ప్రమాదం ఉందని, అప్పులు చేసి సాగు చేసిన రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

### అందుతున్న విద్యుత్ కూడా నిరంతరాయంగా లేకపోవడంతో ఇబ్బందులు

రైతులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువస్తూ, వ్యవసాయానికి కేటాయించిన విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. విద్యుత్ ఒక గంటకు ఒకసారి నిలిచిపోవడం, తిరిగి సరఫరా అయ్యేలోపు మోటార్ల ద్వారా నీరు సక్రమంగా పారకపోవడం వల్ల పొలాలకు తగినంత నీరు అందడం లేదని వాపోయారు. తక్కువ వోల్టేజీ సమస్యలు కూడా ఇబ్బందులకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కేటాయిస్తున్న విద్యుత్ గంటలలోనైనా నిరంతరాయంగా, తగిన వోల్టేజీతో సరఫరా చేస్తే తమ పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని రైతులు విజ్ఞప్తి చేశారు.

### పరిశ్రమలకు కొంతసేపు విద్యుత్ తగ్గించి రైతులకు అందించాలి

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలకు తాత్కాలికంగా కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాను తగ్గించి, ఆ విద్యుత్‌ను వ్యవసాయ అవసరాలకు మళ్లించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ నిర్వహణతో పాటు రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ సమస్యలతో నష్టపోవడం బాధాకరమని, అన్నదాతల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు.

నాలుగు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే సబ్‌స్టేషన్ల ముట్టడి

రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మరో నాలుగు రోజుల్లో విద్యుత్ సరఫరా సమస్యకు పరిష్కారం చూపకపోతే షాద్‌నగర్ నియోజకవర్గంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించి రైతుల పక్షాన ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ఎండిపోతున్న వరి పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రైతుల పంటలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, అన్నదాతలకు న్యాయం జరిగే వరకు బీజేపీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, సీనియర్ నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, సిల్వర్ లింగయ్య, వేణుగోపాల్, ఆకుల గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, సత్యం, మహాలింగం, అమర్నాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి,మురళి, శ్రీశైలం, హరికృష్ణ, బీరస్వామి, ఎల్లయ్యా, కుమ్మరి వెంకటేష్, యాదగిరి, శేఖర్ రెడ్డి, కృష్ణయ్య,లింగయ్య,సత్యనారాయణ, శేఖర్,మరియు రైతులు పాల్గొన్నారు

# సరూర్ నగర్ గురుకులంలో తీవ్ర నీటి ఎద్దడి - అవస్థలు పడుతున్న విద్యార్థులు.

మూడేళ్లుగా బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిన నీటి సరఫరా.

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.

**రంగారెడ్డి జిల్లా / సరూర్ నగర్ , ( లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నీటి కొరత తీవ్రరూపం దాల్చింది. ఇంకా వేసవి కాలం రానేలేదు... అప్పుడే నీటికొరత తలెత్తడం ఏమిటి...? అని సందేహం వస్తుంది కదూ. ఈ పాఠశాలలో గత కొన్నేళ్లుగా విద్యార్థులు నీటి కోసం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కారణం ఏమిటంటే ఈ పాఠశాల సముదాయంలో పూర్తి స్థాయిలో మంచి నీరు సరఫరా కాకపోవడం పాటు బోరు నీళ్లు కూడా సరిపోను రాకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి ట్యాంకర్ ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు. అయితే గత మూడేళ్లుగా యజమానికి నీటి బిల్లులు చెల్లించకపోవడంతో నీటి సరఫరాను నిలిపి వేశారు. ఇక్కడి గురుకుల సొసైటీ పరిధిలో ఉన్నత పాఠశాల, డిగ్రీ కాలేజ్, లా కాలేజీ హాస్టళ్లలోని వందలాది మంది విద్యార్థినీలు, విద్యార్థులు విద్యనభ్యసిస్తుండటం తాగునీరుతో పాటు ఇతర అవసరాలకు వాడుకోనేందుకు నీరు లభించక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



మూడేళ్లుగా బకాయిలు.. నిలిచిపోయిన ట్యాంకర్లు

గత మూడు సంవత్సరాలుగా నీటి సరఫరాకు సంబంధించిన అద్దె కిరాయి బకాయిలను అధికారులు చెల్లించకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. మూడేళ్లుగా బిల్లులు పేరుకుపోవడంతో కాంట్రాక్టర్ నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేసినట్లు తెలుస్తుంది. దీంతో హాస్టళ్లలో ఉంటున్న స్కూల్, కాలేజీ విద్యార్థులు నిత్యకృత్యాల కోసం నీళ్లు లేక అల్లాడిపోతున్నామని విద్యార్థుల ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న తాము స్నానాలు, శుభ్రతతో పాటు కనీసం తాగునీరు కూడా అందక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామంటున్నారు అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న అద్దె బిల్లులను విడుదల చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రిన్సిపాల్‌ను నిలదీసిన తల్లిదండ్రులు...

హాస్టల్‌లో నీటి సమస్యపై సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. విద్యార్థుల సంక్షేమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయమై ప్రిన్సిపాల్ స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులను త్వరలోనే వేరే భవనానికి మారుస్తామని వివరణ ఇచ్చారు. అయితే తాత్కాలిక సర్దుబాట్లు కాకుండా, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాజేంద్రనగర్‌లో నీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలి

జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల వినతి

**గండిపేట, అక్టోబర్ 9 (లోకల్ గైడ్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్, బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్ డివిజన్లలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్, నాయకులు శాంతి కుమార్, చందర్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆయా డివిజన్ల పరిధిలోని కాలనీల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో ఏ రోజు నీటి సరఫరా జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. కనీసం రెండు రోజులకు ఒకసారైనా క్రమం తప్పకుండా తాగునీటిని సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు.వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల నీటి కష్టాలు మరింత తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. పైపులైన్లు పగిలిపోయినా, మోటార్లు కాలిపోయినా సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ మోటార్లను ఏర్పాటు చేయడంతో పాటు, నిరుపయోగంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకులను వినియోగంలోకి తీసుకువచ్చి నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారులను కోరారు.బీఆర్ఎస్ నాయకుల వినతిపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. త్వరలోనే సంబంధిత అధికారులు ఆయా కాలనీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి, తాగునీటి సమస్య తీవ్రతను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.రాజేంద్రనగర్ పరిధిలోని ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని జలమండలి అధికారులు తక్షణమే స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. నీటి సరఫరాను క్రమబద్ధీకరించి, అన్ని కాలనీలకు సరిపడా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలోప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ



**మధిర, అక్టోబర్,9: లోకల్ గైడ్:** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జి.శంకర్ ఆధ్వర్యంలో బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత మరియు సాధికారతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ,2వ వార్డ్ కౌన్సిలర్ బానోత్ రమణ నాయక్ పాల్గొన్నారు. చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ బాలికలు సమాజానికి గర్వకారణమని, వారికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలపై వివక్ష చూపకుండా సమాన హక్కులు కల్పించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించి, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.బాలికల హక్కులను పరిరక్షించడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమానత్వ భావనను సమాజంలో విస్తరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓబి,తౌరియా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బల్లలు, ఏకరూప దుస్తుల పంపిణీ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం..

విద్యార్థులకు అండగా దాతలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి వైరా, అక్టోబర్ 9: లోకల్ గైడ్:** వైరా పట్టణంలోని 20వ వార్డు ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బల్లల పంపిణీతో పాటు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ వర లక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, వైరా గ్రేట్ విజన్ అవని క్లబ్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా విజన్ వీక్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్‌లు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను గుర్తించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కౌన్సిలర్ వరలక్ష్మి శ్యాంబాబును, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సుగ్గల మాధవిని డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొల్లా రాంబాబు, ఉయ్యూరు రామకృష్ణ, గద్దె నీరజ, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, పెనుగొండ ఉపేంద్రరావు, నూకల ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, చెరుకూరి శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, రాయల విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పువ్వల రాము, వాంకుడోత్ బికియా, దుర్గ నాయక్, పందు కుర్ర వెంకటేశ్వర్లు, రాము, దర్గయ్య, పృథ్వీ, హుస్సేన్, కాజా, తేజ, వాత్ నాగేశ్వరరావు, బాలమణి, గోపి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కరుణ, 20వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# నెహ్రూ గంజ్‌లో ప్లాస్టిక్ కవర్లపై దాడులు . రూ.5,000 జరిమానా





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నెహ్రూ గంజ్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై అధికారులు దాడులు నిర్వహించి, సుమారు 5 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని, రూ.5,000 జరిమానా విధించారు. అలాగే, రిలయన్స్ దుకాణం ఎదుట నిర్మాణ సామగ్రిని నిల్వ ఉంచినందుకు సంబంధిత యాజమాన్యానికి రూ.2,000 జరిమానా విధించారు.నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని, దుకాణాల ఎదుట నిర్మాణ సామగ్రిని ఉంచి ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించరాదని అధికారులు సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణ, పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని మున్సిపల్ అధికారులు పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన నల్గొండ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ జి. శ్రీనివాస్, వార్డు అధికారులు, పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు బల్లలు, ఏకరూప దుస్తుల పంపిణీ

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.. విద్యార్థులకు అండగా దాతలు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి వైరా, అక్టోబర్ 9: లోకల్ గైడ్ :** వైరా పట్టణంలోని 20వ వార్డు ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బల్లల పంపిణీతో పాటు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, వైరా గ్రేట్ విజన్ అవని క్లబ్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా విజన్ వీక్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్‌లు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను గుర్తించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కౌన్సిలర్ వరలక్ష్మి శ్యాంబాబును, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సుగ్గుల మాధవిని డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొల్లా రాంబాబు, ఉయ్యూరు రామకృష్ణ, గద్దె నీరజ, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, పెనుగొండ ఉపేంద్రరావు, నూకల ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, చెరుకూరి శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, రాయల విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పువ్వల రాము, వాంకుడోత్ బికియా, దుర్గ నాయక్, పందు కుర్ర వెంకటేశ్వర్లు, రాము, దర్గయ్య, పృథ్వీ, హుస్సేన్, కాజా, తేజ, వాత్ నాగేశ్వరరావు, బాలమణి, గోపి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కరుణ, 20వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను దేవతల లాగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకం

### బతుకమ్మ వేడుకల ద్వారా ఈ తరం పిల్లలకు మన పండుగల గొప్పతనాన్ని సాంప్రదాయాలను సంస్కృతులను తెలియజేయడం మంచి పరిణామం

### చౌటుప్పల్ బ్రతుకమ్మ వేడుకల్లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి .





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 30 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి హాజరై విద్యార్థులతో కలిసి ఆడి పాడారు,మహిళలందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మను సెలబ్రేట్ చేసుకోవడం, పూలను దేవతలా భావించి పూజించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన సంస్కృతి సాంప్రదాయాలను ఈ తరం తెలియజేసేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు.ప్రతి ఒక్కరూ ఈ దసరా సెలవుల్లో గ్రామాలకు వెళ్లి నానమ్మ అమ్మమ్మ లు చెప్పే ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని విద్యార్థినులను ఉద్దేశించి అన్నారు.దేవుడిచ్చిన శక్తితో మా ఊపిరి ఉన్నంతవరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజానికి పేద ప్రజలకు సహాయం చేస్తూనే ఉంటామని పునరుద్ఘాటించారు.ఈ బతుకమ్మ వేడుకల్లో కోమటిరెడ్డి లక్ష్మి గారితో పాటు చౌటుప్పల్ మున్సిపల్ పాలకవర్గ మహిళలు, పుర మహిళలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**మధిర, అక్టోబర్,9: లోకల్ గైడ్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ప్రిన్సిపాల్ శ్రీ జి.శంకర్ , మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత , 2వ వార్డ్ కౌన్సిలర్ బానోత్ రమణ నాయక్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పారుపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళల గౌరవాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర ప్రత్యేకతను, ఐక్యతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, మాతృభూమిపై మమకారం పెంపొందుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల .తౌరియా =లత,.కృష్ణ,

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి

### లింగారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా..

### పాల్గొన్న సర్పంచ్ ఎంసి ప్రవీణ్ ఉపసర్పంచ్ అశోక్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన నూతన ఇంటి గృహప్రవేశ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ఎండీ ఖదీర్ కుటుంబం నూతన గృహంలోకి ప్రవేశించిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి లబ్ధిదారుడిని గృహప్రవేశం చేయించారు.. అనంతరం చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. లింగారెడ్డిగూడ గ్రామంలో తొలి విడతలో 25 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో అనేక ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారుడు ఎండీ ఖదీర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు ఎండీ మహారాజ్, గోద లక్ష్మయ్య యాదవ్, రంగంపల్లి శశాంక్ గౌడ్, వట్టెల మల్లేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ సందుగారి లక్ష్మీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు రంగంపల్లి సురేష్ గౌడ్, పయ్యాల హరికృష్ణ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచులు సందుగారి నరేందర్ రెడ్డి, కాటి మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు గోద రమేష్ యాదవ్, రంగంపల్లి శ్రీధర్ గౌడ్, రంగంపల్లి వీరేష్ గౌడ్, బాలానగర్ సురేష్ గౌడ్, షాబాద్ శంకరయ్య యాదవ్, ధనుల చందు యాదవ్, ఎర్రోళ్ల రామకృష్ణ, ఎర్రోళ్ల అరుణ్, బక్కని చిన్న నర్సింలు, చీపురు గణేష్ యాదవ్, పయ్యాల మల్లేష్ యాదవ్, ఎండీ మమ్మద్, షాబాద్ జంగయ్య యాదవ్, ఎండీ ఫరీద్, ఎండీ షరీఫ్, బీశ్వ యాదయ్య, సందుగారి భూపతి రెడ్డి తదితర గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** 131వ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు భక్తులను, స్థానిక ప్రజలను అసోసియేషన్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాత కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# జోగులాంబ గద్వాల జిల్లా దశాబ్ది వేడుకల్లో బీఆర్ఎస్ 5కే రన్

### కేసీఆర్ ఘనతతోనే జిల్లా ఏర్పాటు

### బాసు హనుమంతు నాయుడు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) అక్టోబర్ 09 :** జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5కే రన్ నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ప్రారంభించిన ఈ రన్ పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణి చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా వైఎస్సార్ చౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. కేసీఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు కలెక్టరేట్, మెడికల్, నర్సింగ్ కాలేజీలు, ఎస్పీ కార్యాలయం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**మధిర, అక్టోబర్,9: లోకల్ గైడ్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ప్రిన్సిపాల్ శ్రీ జి.శంకర్ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత 2వ వార్డ్ కౌన్సిలర్ బానోత్ రమణ నాయక్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పారుపల్లి విజయ్ కుమార్ గారు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళల గౌరవాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర ప్రత్యేకతను, ఐక్యతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, మాతృభూమిపై మమకారం పెంపొందుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల తౌరియా లత,.కృష్ణ,

# బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

రచ్చ రాములమ్మ.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సంస్కార భారతి నల్లగొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(ఉమెన్స్ డిగ్రీ కాలేజ్) నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు వైస్ టీవీ ఫౌండర్, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ ,జాతీయవాది రచ్చ రాములమ్మ (రమ్యకృష్ణ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన పూల పండగ,మన తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించాలని,భారతీయ పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిరూపాలని అన్నారు.సంస్కార భారతి ఆధ్వర్యంలో గత వారం నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సంస్కార భారతి తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి జమల్పూర్ నిరంజన్ హాజరై మాట్లాడడం జరిగింది. వారు మాట్లాడుతూ సంస్కార భారతి గత 50 సంవత్సరాల పైచిలుకు చరిత్ర కలిగి దేశవ్యాప్తంగా కళలను,ఆటలను,పాటలను,వివిధ రంగాల కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కళాకారులకు ఒక వేదికగా ఉంటుందని అన్నారు.ఇంత వైభవంగా,ఘనంగా బతుకమ్మ సంబరాలను,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస్ రాజు , సంస్కార భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన శ్రీధర్, సామాజిక కార్యకర్త పొట్టిపాక నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ మంజుల ,బతుకమ్మ ఉత్సవాల కన్వీనర్ సునీత , కల్చరల్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ వీరన్న ,ప్రో.దయానంద్ , ప్రో.వసంత ,ప్రో.జ్యోత్స్న , శంకర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టలను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు!

### సురసముద్రం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డీఈఈ ప్రతాప్‌రెడ్డి

### తొలగించిన కట్టను పునరుద్ధరిస్తాం.. అక్రమ మట్టి తరలింపును సహించం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 9 :** చెరువుల కట్టలను ధ్వంసం చేసినా, జలవనరులకు నష్టం కలిగించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సురసముద్రం చెరువు కట్టలో కొంతభాగం తొలగింపుపై పత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సురసముద్రం చెరువు కట్టను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తొలగించిన ప్రాంతానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు కట్టను త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. చెరువుల పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.అనంతరం విటాయిపల్లి పల్లె చెరువును సైతం పరిశీలించారు. చెరువుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించినా, కట్టలకు నష్టం కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తు అవసరాల కోసం విలువైన జలవనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, చెరువుల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధి పనులకు నిరంతరం కృషి

### రూ. 2.51 కోట్లతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 09 లోకల్ గైడ్:** రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని భవాని కాలనీ, ప్రేమావతిపేట (డివిజన్ నెం. 120, కాలనీలలో రూ.2.51 కోట్లతో సిసి రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృధి రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.ప్రజల మౌలిక వసతులు సదుపాయాలకు మెరుగుపరచడమే ప్రభుత్వం లక్ష్యంమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల అరెస్ట్ ను నిరసిస్తూ అమిత్ షా, సిఇసి జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, ఎన్ ఎస్ యు ఐ నల్గొండ జిల్లా అధ్యక్షుడు అల్లి అంజన్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల ను అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సిఇసి జ్ఞానేశ్ కుమార్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు అల్లి అంజన్ యాదవ్ మాట్లాడుతూ సర్, ఓటర్ల జాబితా పై శాంతియుత నిరసన చేస్తున్న రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి. సర్ లో పారదర్శకత ఉండాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరు ప్రసాద్ గౌడ్, జిల్లా నాయకులు సాయి తేజ,అనుముల పురి గౌయల్, సూర్య, చిట్టీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ముత్యాలమ్మ గూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

ప్రధానోపాధ్యాయురాలు (ప్రిన్సిపల్) కోటేశ్వరి



**లోకల్ గైడ్ అక్టోబర్ 9 మహబూబాబాద్** :మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం లో ఎఔ ూనూ (గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల)లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యా ర్థులు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (ప్రిన్సిపల్) కోటేశ్వరి మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో బతుకమ్మల చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ, బతుకమ్మ పాటలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాన్ బాస్కో స్కూల్‌లో వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**తల్లాడ: అక్టోబర్,9: లోకల్ గైడ్:** తల్లాడ మండలం పినపాక గ్రామంలోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో ముస్తాబై, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అమర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరుతు, చప్పట్లు కొడుతూ సాంప్రదాయ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకే ఇటువంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినుల ఆటపాటలతో పాఠశాల ఆవరణలో కోలాహల వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## దండుమైలారం పిఏసిఎస్ లో రైతుల పాస్‌బుక్‌లు పూర్తిగా భద్రం తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

**ప్రైవేట్ వ్యక్తుల వద్ద తాకట్టు పెట్టినట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవంలి**

**పిఏసిఎస్ చైర్మన్ మంచాల అంజమ్మ.సంఘ సెక్రటరీ బి. ధనరాజ్ ఖండన**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 9( లోకల్ గైడ్) :** దండుమైలారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులు తాకట్టు పెట్టిన పట్టాదారు పాస్‌బుక్‌లను బయట ప్రైవేట్ వ్యక్తుల వద్ద తాకట్టు పెట్టినట్లుగా కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలను పిఏసిఎస్ చైర్మన్ మంచాల అంజమ్మ, సంఘ సెక్రటరీ బి. ధనరాజ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. సంఘంలో రైతులు పెట్టిన ఏ ఒక్క పాస్‌బుక్‌ను కూడా బయట ఎవరి వద్ద తాకట్టు పెట్టలేదని, రైతుల పత్రాలన్నీ సంఘ కార్యాలయ లాకర్లలో అత్యంత పటిష్టమైన భద్రత మధ్య సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. మీడియా మరియు సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు వార్తల నేపథ్యంలో సంఘ పరిధిలోని దండుమైలారం, రాయపోల్, ముకున్నూర్, నేర్రపల్లి గ్రామాలకు చెందిన రైతులు స్వయంగా కార్యాలయానికి రాగా, వారికి సంబంధించిన ఒరిజినల్ పాస్‌బుక్‌లను ప్రత్యక్షంగా చూపించి వారి సందేహాలను నివృత్తి చేసి పూర్తి భరోసా కల్పించినట్లు తెలిపారు. తమ పాస్‌బుక్‌లు భద్రంగా ఉన్నట్లు చూసుకున్న రైతులు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు....ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ--- “దండుమైలారం పిఏసిఎస్ వార్షికంగా రూ. 30 కోట్ల పైచిలుకు టర్నోవర్‌తో, వరుసగా ‘ ఏ ‘ గ్రేడ్ సాధిస్తూ ముందుకు సాగుతోంది. జిల్లాలోనే అప్పుల వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అవార్డులను అందుకున్న ఘన చరిత్ర మన సంఘానికి ఉంది. దాదాపు 3000 మంది సభ్యులకు బంగారు రుణాలు, కోళ్లఫారాలు, పాడి పశువుల పెంపకానికి రుణాలు అందిస్తూ ఎంతో పారదర్శకంగా నడుస్తున్న సంఘం ఇది. సంస్థ యొక్క స్వచ్ఛమైన ప్రతిష్టను దిగజార్చేందుకు మరియు రైతుల మనోభావాలను దెబ్బతీసేందుకు కొందరు దురుద్దేశపూర్వకంగా ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారు” అని మండిపడ్డారు....ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా సహకార అధికారి ( డి సి ఓ ) పూర్తి వివరాలతో లిఖితపూర్వక వివరణ సమర్పించడం జరిగిందని తెలిపారు. సంఘంలో రైతుల పత్రాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి అవకతవకలకు తావులేదని స్పష్టం చేస్తూ, రైతులు, ప్రజలు ఇటువంటి నిరాధారమైన, తప్పుడు పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని పిఏసిఎస్ మంచాల అంజమ్మ, సంఘ సెక్రటరీ బి. ధనరాజ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా వినతులకు సత్వర పరిష్కారం చూపిన ఎమ్మెల్యే శంకర్ అన్న..

గతనెల 30వ తేదీన వినతి పత్రం నేడు అభివృద్ధికి శ్రీకారం..

కొందుర్గ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డికి,పీఏసిఎస్ చైర్మన్ అనిత జితేందర్ రెడ్డిలకు

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రేగడి చిలకమర్రి గ్రామ ప్రజలు



**లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్** : రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని రేగడి చిక్కమర్రి గ్రామ ప్రజలు గ్రామంలో చాలా కాలం నుండి సరైన పారిశుధ్యం,మురుగు కాలువలు, లేఖ గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారు,,అయితే వారు గడచిన నెల 30 వ తేదీన కొందుర్గ్ మండల అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఉమ్మడి మండలం చైర్మన్ ఏ.అనిత జితేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలో మురుగు కాలువలు లేఖ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.,ఆయన వెంటనే స్పందించిన ఏకంగా గ్రామ పారిశుద్య ,డ్రైనేజీ పనుల కోసం పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నేడు గ్రామంలో పనులు ప్రారంభించే పని ప్రదేశాన్ని, పరిశీలిస్తూ, ఆ గ్రామ ప్రజలు మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే మండల అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ ,అనిత జితేందర్ రెడ్డి లకు కూడా కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు తెలిపారు..

# ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు....

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎల్-1 జాబితాలోకి తీసుకురావాలి**

**నిర్దేశించిన నమూనాలో వాస్తవ సమాచారంతో నివేదికలు సమర్పించాలి**

**ఎల్-2, ఎల్-3, ఎల్-0, కొత్త దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి**

**స్లాబ్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి**

**గృహ నిర్మాణ శాఖ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్-09: లోకల్ గైడ్ ;** ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పనుల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన నివేదికలను నిర్దేశించిన




నమూనాలో వాస్తవ సమాచారంతో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వాస్తవ వివరాలు సమర్పించకుండా నిర్లక్ష్యం వహిస్తే సమీక్షలు కొనసాగించడంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో పథకం అమలుకు ఎవరు బాధ్యత వహిస్తున్నారో స్పష్టంగా నిర్ధారించుకొని, ప్రతి అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

**మండల స్థాయిలో ఎంపీడీవోలదే పూర్తి బాధ్యత :**

మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఎంపీడీవోలు పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ ఏఈలు ఎంపీడీవోల సమన్వయంతో పనిచేయాలని, సర్వే వివరాల సేకరణ, నివేదికల సమర్పణ, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**అర్హులైన దరఖాస్తులను ఎల్-1 జాబితా లోకి తీసుకురావాలి :**

ఎల్-1 జాబితాలోని దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్-2 జాబితాలోని దరఖాస్తుదారుల అర్హత, భూమి పత్రాల లభ్యతను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పరిశీలించి, అర్హులైన వారిని నిబంధనల ప్రకారం ఎల్-1 జాబితాలోకి తీసుకురావాలని సూచించారు.భూమి పత్రాలు లేవనే కారణంతో అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం సరికాదని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ భూమా, ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూమా, లేక అభ్యంతరాలు లేని ఇతర భూమా అనే అంశాలను సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్ధారించాలని తెలిపారు. స్థానిక సర్పంచ్‌లు, గ్రామ పెద్దలతో చర్చించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. భూమికి సంబంధించిన యాజమాన్య పత్రాలు అందుబాటులో లేకపోయినా, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలించి, మిగిలిన అర్హతలు సరిపోతే దరఖాస్తులను ఎల్-1 స్థాయికి పంపించాలని ఆదేశించారు. ఈ అంశాలపై శిక్షణ సమయంలోనే స్పష్టమైన సూచనలు జారీ చేశామని తెలిపారు.

**ఎల్-0, ఎల్-3, కొత్త దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి :**

ఎల్-3 జాబితాలో ఉన్న లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారిని ఎల్-1 జాబితాలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్-2, ఎల్-3, ఎల్-0 జాబితాల్లోని దరఖాస్తులతో పాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారిని ఎల్-1 స్థాయికి తీసుకురావాలని సూచించారు. ఎల్-0, కొత్త దరఖాస్తుల వివరాలను నిర్దేశించిన నమూనాలో తయారు చేసి హౌసింగ్ పీడీకి పంపాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందుకోసం అన్ని మండలాలకు ఒకే విధమైన నమూనాను రూపొందించాలని సూచించారు. గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులైన ఎల్-1 దరఖాస్తులు కలెక్టర్ లాగిన్‌కు చేరుతాయని, అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి విచారణ వివరాలు, స్పష్టమైన సిఫార్సులు, సమర్థన నివేదికలను కలెక్టర్‌కు భౌతికంగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి సిఫార్సులు పంపించాలని సూచించారు.

**స్లాబ్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి :**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్లాబ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లకు చెల్లించే 25 శాతం మొత్తానికి సంబంధించి స్లాబ్ విస్తీర్ణ నిబంధనలను పాటించాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా స్లాబ్ వేయని ఇళ్లకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేకంగా మీడియా సమావేశాలు నిర్వహించాలని, స్లాబ్ నిబంధనలపై ప్రత్యేక పత్రికా ప్రకటన విడుదల చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో ఎల్-3 జాబితా నుంచి ఇళ్లు మంజూరై, క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభించి, పనుల వివరాలు నమోదు చేసిన లబ్ధిదారులకు ఒకేసారి మినహాయింపుగా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందని తెలిపారు. అయితే పనులు ప్రారంభించని, నిర్మాణ వివరాలు నమోదు కాని ఇళ్లకు ఈ మినహాయింపు వర్తించదని స్పష్టం చేశారు. ఇలాంటి ఇళ్ల లబ్ధిదారులు ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించకుండా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా గుర్తించిన ఇళ్లకు సంబంధించి ఈ సమాచారం లబ్ధిదారులకు తప్పనిసరిగా చేరాలని సూచించారు. అర్హత పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం ఎల్-1 జాబితాలోకి మార్పు జరిగిన తరువాతే తదుపరి నిర్మాణ పనులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయిన తరువాత కూడా పనుల్లో పురోగతి లేకపోతే సంబంధిత లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సంబంధిత హౌసింగ్ ఏఈలు, తహసీల్దార్లు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి రెండు పడక గదుల ఇళ్ల వాస్తవ పరిస్థితులను నమోదు చేయాలని ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించాలి :**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రాధాన్యతను క్షేత్ర స్థాయి సిబ్బంది అర్థం చేసుకొని బాధ్యతా యుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఇందిరమ్మ ఇళ్ల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, తల్లాడ, రఘునాథ పాలెం, ఖమ్మం అర్బన్, మధిర తహసీల్దార్లు, ఈడీఎం దుర్గాప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీగూడలో కబ్జాదారుల చెరనుంచి సుమారు 100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

హైకోర్టు తీర్పుతో సర్వేనెంబర్ 156/1 లోని 4 ఎకరాల ప్రభుత్వ భూమికి బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు.

తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు రియల్టర్లు 4 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్లాట్లుగా చేసి విక్రయం. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చట్టపరమైన చర్యలు ఉంటాయి

– రాజేంద్రనగర్ డిప్యూటీ తహసిల్దార్ బి. రాములు.




రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ) : రాజేంద్రనగర్ మండలం లక్ష్మిగూడలోని సర్వేనెంబర్ 156/1 లోని 4 ఎకరాల (100 కోట్ల ) ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది. గత కొన్నేళ్ల క్రితం కొందరు రియాల్టర్లు రాజకీయ నాయకుల అండదండలతో మైలార్దేవ్ పల్లి సర్వేనెంబర్ 156/2 తో తప్పుడు పత్రాలు సృష్టించి సర్వేనెంబర్ 156/1 ప్రభుత్వ భూమిలో 4 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. కబ్జా చేసినా భూమిలో ప్లాట్లుగా విభజించి 100, 150, 200 గజాల చొప్పున సగం వరకు విక్రయించారు. ఈ క్రమంలో కొందరు స్థానికులు లక్ష్మిగూడలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నట్టు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు కబ్జాలను తొలగించి తొలగించారు. అయినా ఆ కబ్జాదారులు రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా ఇది ప్రభుత్వ భూమి కాదు, ప్రైవేటు భూమి అంటూ కోర్టుకెళ్లారు. కేసు కోర్టులో పెండింగ్ లో ఉన్నప్పటికీ మరికొన్ని ప్లాట్లు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఈ ప్లాట్ లను కొనుగోలు చేసిన కొందరు యజమానులు కొన్ని ఇళ్ళను కూడా కట్టుకున్నారు. రెవెన్యూ అధికారులు ఇదీ ప్రభుత్వ భూమి ఎవరు ఇళ్ళు కట్టుకోవద్దు అంటూ యజమానులకు, ప్లాట్లు విక్రయించిన కబ్జాదారులకు చెప్పిన పట్టించుకోలేదు. దింతో కొందరు ఇళ్ల నిర్మాణాలను ఆపివేశారు. ఈ కబ్జాదారులపై పోలీస్ స్టేషన్ లో రెవెన్యూ అధికారులు ఫిర్యాదు కూడా చేశారు. చివరికి ఈ భూమి పంచాయతీ హైకోర్టుకి వెళ్ళింది. గత కొన్నేళ్లుగా ఈ భూమిపై వాదోపవాదాలు జరిగిన అనంతరం ఎట్టకేలకు ఈ నాలుగు ఎకరాల భూమి సర్వేనెంబర్ 156/1 లోనిదే, ఇదీ కచ్చితంగా ప్రభుత్వ భూమిగా పరిగణిస్తూ హైకోర్టు తీర్పును వెల్లడించింది. దీంతో రాజేంద్రనగర్ డిప్యూటీ తహసిల్దార్ బి. రాములు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అంటూ గురువారం బోర్డును ఏర్పాటు చేశారు. . హైకోర్టు తీర్పుతో సుమారు 100 కోట్ల భూమికి విముక్తి కలిగింది – రాజేంద్రనగర్ డిప్యూటీ తాసిల్దార్ బి రాములు. లక్ష్మిగూడలోని మైలార్దేవ్ పల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 156/1 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అని హైకోర్టులో ఆర్డర్ రావడంతో ఆయా భూమిలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని రాజేంద్రనగర్ డిప్యూటీ తాసిల్దార్ బి రాములు తెలిపారు. అయితే ఈ ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 1506/2 పై కొందరు పత్రాలు సృష్టించి ప్రభుత్వానికి చెందిన సర్వేనెంబర్ 156/1 లోని 4 ఎకరాలు కబ్జా చేసినట్లు తేలింది. ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసినా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. అందుకోసం ఎవరు కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేయరాదని హెచ్చరించారు.

# జాతీయ ఆయుష్ మిషన్ కింద అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ పబ్లిక్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎంపిక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.భర్తీ చేయనున్న పోస్టులు -- వేతన వివరాలు 1. ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు: 3 పోస్టులు -- నెలకు రూ.40,000. 2. ఫార్మసిస్ట్: 1 పోస్టు -- వేతన వివరాలు నోటిఫికేషన్ ప్రకారం. 3. సైకోసోషియల్ కౌన్సిలర్: 1 పోస్టు -- ఒక్కో సెషన్‌కు రూ.500. సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు, ఆన్-కాల్ ప్రాతిపదికన విధులు నిర్వహించాల్సి ఉంటుంది. 4. యోగ ప్రొఫెషనల్: 1 పోస్టు -- నెలకు రూ.28,000. 5. మల్టీ పర్పస్ వర్కర్ : 2 పోస్టులు -- నెలకు రూ.15,000. వయోపరిమితి 2026 జూలై 1వ తేదీ నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 44 సంవత్సరాలు ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు, రిజర్వేషన్లు వర్తిస్తాయి. 9దరఖాస్తుల స్వీకరణ2026 అక్టోబర్ 12వ తేదీ నుంచి అక్టోబర్ 22వ తేదీ వరకు పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు సమర్పించే విధానం అభ్యర్థులు సంబంధిత పోస్టుకు నిర్దేశించిన దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి, అర్హతలకు సంబంధించిన విద్యార్హతల ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన ప్రతులను జతచేయాలి. దరఖాస్తులను స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా సమర్పించవచ్చు. దరఖాస్తులు సమర్పించాల్సిన చిరునామా: జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కొంగరకలాన్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా- 501510 తెలంగాణ. ముఖ్య గమనిక : 2026 అక్టోబర్ 22వ తేదీ తర్వాత అందిన దరఖాస్తులను స్వీకరించరు. పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, అనుభవం, ఎంపిక విధానం, ఇతర నిబంధనల వివరాల కోసం అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలి. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎంపిక కమిటీ కోరింది.**

## గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**కార్యకర్తలకు బీఆర్ఎస్ నాయకుడు జూపల్లి రమణారావు పిలుపు**

**మరోసారి రాకేశ్ రెడ్డికే ఎమ్మెల్సీ టికెట్: జూపల్లి వెల్లడి**

**అశ్వారావుపేటలో విలేకరుల సమావేశం**



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులుకోఆర్డినేటర్ జూపల్లి రమణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ఓటర్ల నమోదు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కును పొందాలని ఆకాంక్షించారు. అర్హులైన పట్టభద్రులు తమ సాధారణ ఓటర్ గుర్తింపు కార్డుతో పాటు డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జతచేసి సమీపంలోని కేంద్రాల్లో ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదయ్యేలా పాత్రికేయులు సైతం విస్తృతంగా కథనాలు ప్రచురించి అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ?గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటున్న రాకేశ్ రెడ్డికే పార్టీ అధిష్ఠానం మరోసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తోందని జూపల్లి స్పష్టం చేశారు. పార్టీ కేడర్ అంతా ఐక్యంగా శ్రమించి, భారీ సంఖ్యలో ఓటర్లను నమోదు చేయించి రాకేశ్ రెడ్డి ఘన విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు విలేకరులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంపై పాత్రికేయులు ప్రశ్నించగా, ఆ అంశాన్ని ఇప్పటికే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని త్వరలోనే మీడియాకు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ?ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, కలపాల బాబురావు, సంకా ప్రసాద్, వెంకన్న బాబు, తూంపాటి రమేష్, సాదు జోస్నాబాయి, ప్రసాదు, ఆసిఫ్, బుజ్జి బాబు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ళ నిరీక్షణకు తెర.!!

**కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు మున్సిపల్ తీర్మానం..**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన శాలివాహన సంఘం నాయకులు..**



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 9:** శాలివాహనలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కవిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. ఇన్నాళ్ల నిరీక్షణకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో విగ్రహప్రతిష్ట కు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. దీంతో వనపర్తి జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ఆకాంక్షకు మార్గం సుగమమైంది. మహనీయురాలు సేవలను స్మరించుకోవడం , వేడుకలకే పరిమితం కాకూడదని, వారి ఆశయాలకు తగిన గౌరవం కల్పించాలనే సంకల్పంతో వనపర్తి శాలివాహన సంఘం ముందుకు వచ్చింది. సెప్టెంబర్ 30న కుమ్మరి సంఘం, కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశరాం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సెప్టెంబర్ 30న తీర్మానం చేయడంతో మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు రూపం దాల్చింది.

భూమిపూజకు సన్నాహాలు...

విగ్రహ ప్రతిష్ఠకు తీర్మానం జరగడం తొలి అడుగు మాత్రమేనని,తదుపరి పనులు కూడా వేగంగా పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ఠ కలను సాకారం చేయాలని శాలివాహనుల సంఘం తీర్మాణం చేసింది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టి తీసుక వెళ్లారు .ఆయన వెంటనే స్పందించి త్వరలోనే భూమిపూజ చెద్దామని చెప్పారు . మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠ కు కార్యరూపం దాల్చడంతో శాలివాహనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బొడ్డుపల్లి నరసింహ, వనపర్తి టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ వనపర్తి టౌన్ గౌరవ అధ్యక్షులు మన్నెంకొండ బొడ్డుపల్లి మణ్యం,బొడ్డుపల్లి వెంకటయ్య,బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి, యువనాయకులు యువకులు గుణగంటి లక్ష్మీనారాయణ గుణగంటి అంజి సూర్యవంశం శివ.సతీష్,చిన్న,రమేష్, రాజు,గుణగంటి పవన్, నాగపూర్ అంజి,గుణగంటి లోకేష్,గుణగంటి యాదగిరి, యువకులు పాల్గొన్నారు.

## శుభం హోటల్‌లో మహర్షి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ



**కుత్బుఅపూర్ అక్టోబరు 9 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** మహర్షి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుభం హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధు సర్ ముఖ్య పాత్ర పోషించారు. నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, వారి పరిచయాలు, స్నేహ సంబంధాలను పెంపొందించేందుకు ఈ వేడుకలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిద్ధు సర్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో కళాశాల దశ ఎంతో కీలకమైనదని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలనుఅలవర్చుకోవాలనివిద్యార్థులకుసూచించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆటపాటలతో శుభం హోటల్‌లో సందడి నెలకొంది. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి, వారితో స్నేహపూర్వకంగా మెలిగారు. ఈ కార్యక్రమం విద్యార్థుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించింది. అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. మహర్షి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలను అందించాయి.

## ఎక్లాస్ పూర్ అంగన్వాడి లోవగణంగా బతుకమ్మ



**నారాయణపేట అక్టోబర్ 9 :** నారాయణపేట మండ లం ఎక్లాస్పూర్ అంగన్వాడి కేంద్రం 1 లో శుక్రవారం చిన్నారులతో అంగన్వాడీ టీచర్ కే సువర్ణ గౌడ్ ఆయమ్మ మహాదేవి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగానిర్వహించారు .ఈ సందర్భంగా చిన్నారుల తో కలసి బతుకమ్మ పాట లు పాడుతూ బొద్దెమ్మ వేస్తూ సరదాగా గడిపారు. చిన్నారులు సైతం చూడ ముచ్చటగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి మురిపించారు.

# తెలంగాణ సంస్కృతికి అద్దం మాంటిస్సోరిలో బతుకమ్మ సంబరం!

**ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..**

**చిన్నారులకు తెలంగాణ సంప్రదాయాలపై అవగాహన**





**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ కారేపల్లి మాంటిస్సోరి పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ప్రిన్సిపాల్ మినీ జోజో ప్రత్యేక శ్రద్ధతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆమె ఉపాధ్యాయ బృందంతో కలిసి ఈ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని చిన్నారులకు వివరిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఏర్పాటు చేసి, సంప్రదాయ పాటలు పాడుతూ, వాటికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల కేరింతలు, రంగురంగుల పూలతో పాఠశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.

విద్యతో పాటు సంస్కారానికి ప్రాధాన్యత

ప్రిన్సిపాల్ మినీ జోజో విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ, తెలంగాణ ప్రజల జీవనశైలిలో పండుగలకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని తెలియజేశారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడం, ప్రకృతిని ఆరాధించడం, పూల ప్రాముఖ్యతను గుర్తించడం ఈ పండుగలోని ప్రధాన అంశాలని వివరించారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని చిన్నారులకు తెలియజేశారు.

భావితరాలకు సంప్రదాయాలను పరిచయం చేయడమే లక్ష్యం

విద్యార్థులు చిన్నతనం నుంచే మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రిన్సిపాల్ మినీ జోజో వివరించారు. పండుగల వెనుక ఉన్న అంతరార్థాన్ని తెలుసుకోవడం ద్వారా పిల్లల్లో మన సంస్కృతి పట్ల గౌరవం, ప్రకృతి పట్ల ప్రేమ, సమాజంలో ఐకమత్య భావన పెంపొందుతాయని తెలిపారు. పుస్తకాల ద్వారా అందించే విద్యతో పాటు, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాన్ని అందించడం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేస్తూ బతుకమ్మ వేడుకలను నిర్వహించిన ప్రిన్సిపాల్ మినీ జోజో ప్రయత్నం పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపింది. ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మినీ జోజో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

అదనపు కలెక్టర్ విక్టర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 9 లోకల్ గైడ్ :** హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతలో విస్తృత అవగాహన కల్పించి, వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగ వ్యవహరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి నిర్వహించిన హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై గిరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు సరైన అవగాహన ఉండాలని అన్నారు. వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం పెంపొందించాలని సూచించారు. హెచ్ఐవీ నివారణకు వైద్యారోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ బైక్ ర్యాలీ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ప్రారంభమై నూతన బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రైల్వే స్టేషన్, సిరిసిల్ల రోడ్డు మీదుగా రామారెడ్డి చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం తిరిగి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

హెచ్ఐవీ నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.ఎన్. గిరి మాట్లాడుతూ, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. వ్యాధి పట్ల వివక్ష చూపకుండా, బాధితులకు గౌరవం, సహకారం అందించాలని సూచించారు. నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

హెచ్ఐవీ రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు కృషి

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ఐవీ నివారణ, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు.ఇప్పటికే జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. యువతలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై మరింత చైతన్యం కల్పించేందుకు రానున్న రోజుల్లోనూ విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. హెచ్ఐవీ నివారణపై సరైన అవగాహన కల్పిస్తూ, కామారెడ్డిని హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ వెంకట్ స్వామి, డాక్టర్ రోహిత్, డాక్టర్ సాయి ఈశ్వరి, డాక్టర్ స్నేహ, డాక్టర్ అంచల్, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి సుధాకర్, ఉప జిల్లా విస్తరణ మరియు మాధ్యమ అధికారి వేణుగోపాల్, ఓఎస్‌డీ చలపతి, ఈసీ స్వామి, రమేష్, కార్యాలయ పర్యవేక్షకుడు అమ్రీష్, కార్యాలయ సిబ్బంది, హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, రాజీవ్‌నగర్, ఇస్లాంపురా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి.

**బీసీ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం..**

**విద్యా, వైద్య రంగాల్లో రెండు దశాబ్దాలుగా సామాజిక సేవ...**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** బీసీల హక్కుల సాధన కోసం సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తూ, విద్యా, వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ గుజ్జ సత్యం ఎన్నో సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, కులగణన, విద్యా, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, స్కాలర్‌షిప్‌లు, బీసీ కార్పొరేషన్ల బలోపేతం వంటి కీలక అంశాలపై ఆయన నిరంతరం ఉద్యమిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే బీసీ ఉద్యమాలు, సమావేశాలు, ధర్నాలు, రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటూ వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు గుజ్జ సత్యం కృషి చేస్తున్నారని అన్నారు.బీసీలకు కేవలం సంక్షేమ పథకాలే కాకుండా, రాజకీయ సాధికారత, నిర్ణయాత్మక వ్యవస్థల్లో తగిన ప్రాతినిధ్యం కూడా అవసరమని పేర్కొన్నారు.బీసీ ఉద్యమంతో పాటు గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించేందుకు గుజ్జ సత్యం కృషి చేస్తున్నారని లక్ష్మీనారాయణ తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా పనిచేస్తున్నారని చెప్పారు. సత్యం హోమియోపతి ద్వారా సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ సామాజిక సేవలోనూ తనవంతు పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.పద్మశాలి సమాజానికి చెందిన గుజ్జ సత్యం చేనేత కార్మికుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని లక్ష్మీనారాయణ అన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి భద్రత, వృత్తి పరిరక్షణ, ఆర్థిక సహాయం, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.బీసీ ఉద్యమంలో సుదీర్ఘ అనుభవం, విద్యా--వైద్య రంగాల్లో సేవలు, వెనుకబడిన వర్గాల సమస్యలపై అవగాహన కలిగిన గుజ్జ సత్యంకు శాసనమండలిలో అవకాశం కల్పిస్తే బీసీలు, పేద విద్యార్థులు, చేనేత కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలను చట్టసభలో మరింత బలంగా వినిపించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గుజ్జ సత్యం ఉద్యమ ప్రస్థానం, సామాజిక సేవలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి ఆయన పేరును సిఫారసు చేయాలని దుడుకు లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధనకు, సామాజిక న్యాయానికి అంకితమైన నాయకులకు తగిన గుర్తింపు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన మాధురి

**- మెడిసిన్ సీటు సాధించిన మాధురి**

**- తల్లిదండ్రులు పేదల కష్టాలు తీరుస్తా**

**- తల్లిదండ్రుల ఆనందం**



**మాగనూరు అక్టోబర్ 9:** ప్రతిభకు పేదరికం అడ్డుకాదని ఫ్రీ మెడికల్ సిటు సాధించి మాధురి నిరూపించింది.తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఒకవైపు చదువుకుంటూనే మరో వైపు తల్లిదండ్రుల కష్టానికి తాను తోడుగా ఉంటూ డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని సాధించుకుంది మాధురి. ఎంబీబీఎస్ సీటు సాధించి శభాష్ అనిపించు కుంది మాగనూర్ కు చెంది న బులిమెని మాధురి. కృషి పట్టుదల ఉంటే దేన్నైనా సాధించొచ్చు అని నిరూపించింది. పేదరికం అనేది దేనికి అడ్డు కాదని ఏదైనా సాధించాలి అని ధృడ సంకల్పం ఉంటే చాలు మన కలలను సహ కారం చేసుకోవడానికి మన నమ్మకమే నిజమైన బలం అంటూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది మాధురి . మాగనూర్ గ్రామానికి చెందిన బులిమెని ఆంజనేయులు కుమార్తె కె. బులిమెని మాధురి వనపర్తి ఇన్స్టిట్యూట్‌లో ఫ్రీ మెడి కల్ సీటు సంపాదించింది. మాగనూర్ గ్రామానికి చెందిన బులిమెని మాధురి తండ్రి బులిమెని ఆంజనేయులు వృత్తి రీత్యా వ్యసాయం చేసుకుంటూ చిన్న చిన్న కరెంట్ రిపేర్లు నిర్వహిస్తున్నాడు. ఆమె తల్లి వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాని కి ఆర్థికంగా ఆసరాగా నిలు స్తుంది. మాధురి చిన్ననాటి నుంచే ఊర్లో ఏడవ తరగతి వరకు ప్రతిభ పాఠశాలలో చదివి 8వ తరగతి నుంచి 10 వరకు మక్తల్ లోని బ్రిలియంట్ పాఠశాల లో ఇంటర్మీడియట్ వరకు మహబూబ్ నగర్ లోని ఓ గురుకుల కళాశాల లో విద్యాభ్యాసం చేసింది.పట్టుదలతో డాక్టర్ కావాలన్నా తలంపుతో చదివి ఎట్టకేలకు మెడిసిన్ సీటు సాధించి ఆదర్శంగా నిలిచింది.మాధురి మెడిసిన్ సీటు సాధించడంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నన్ను తొలగించే అధికారం మండల అధ్యక్షుడికి లేదు

పదవిలో కొనసాగుతా అశోక్ గౌడ్



**నారాయణపేట అక్టోబర్ 9 :** తనను మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాధ్య తల నుంచి తొలగించే అధికారం మండల అధ్యక్షుడు జయా నంద్ రెడ్డి కి లేదని తను యధావిధిగా పదవిలో కొనసాగుతానని అశోక్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవా రం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమా వేశంలోమాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శి ని తొలగించే అధికారం మీకు ఎవరిచ్చారు? కనీసం షోకా జ్ నోటీసు ఇచ్చి వివరణ కోరే విధానం కూడా పాటిం చరా? పార్టీకి సంబంధించిన క్రమశిక్షణా చర్యలు తీసుకో వడానికి నిర్దిష్టమైన విధానా లు ఉంటాయన్న సోయి లేదా అని ప్రశ్నించారు. వాటిని పక్కనపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని అశోక్ గౌడ్అన్నారు.ఒకవేళ నాపై ఏవైనా ఆరోపణలు ఉంటే ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి, నా వివరణ కోరాలి. అనంతరం పార్టీ నిబంధ నల ప్రకారం సంబంధిత నాయకత్వం నిర్ణయం తీసుకోవాలి. అంతేకానీ, పత్రికల ద్వారా నా బాధ్య తల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించ డం ఏ విధమైన పార్టీ క్రమశిక్షణ అని ప్రశ్నిం చారు.జయానంద్ రెడ్డి ఒక్క విషయం గుర్తుంచు కోండి!నేను మీలాగా రాజకీయ స్వార్థాల కోసం పార్టీ లు మారుతూ భారతీయ జనతా పార్టీలోకి రాలేదు. నిక్కచ్చిగా, నిజాయితీగా పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నాను.నాకు పదవు లు ముఖ్యం కాదు పార్టీ సిద్ధాంతాలు ముఖ్యం! నాకు హోదాలు ముఖ్యం కాదు.. కార్యకర్తల ఆత్మగౌ రవం ముఖ్యం!నాకు వ్యక్తి గత ప్రయోజనాలు ముఖ్యం కాదు పార్టీ గౌరవం ముఖ్యం!పదవులు వస్తుంటాయి పోతుంటా యి కానీ పార్టీ కోసం పని చేసే నిజాయితీగల కార్య కర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదనీ అన్నారు.నా ప్రశ్న ఒక్కటేషోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ కోర కుండా, పార్టీ నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకో కుండా ఒక మండల ప్రధాన కార్యదర్శిని తొలగిస్తున్నట్లు ప్రకటించే అధికారం మీకు ఎవరిచ్చారు? అదేవిధంగా అశోక్ గౌడ్ మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి కొనసాగుతాననీ వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈ ఆంజనేయులు గౌడ్ వార్డ్ మెంబర్లు భరత్ కుమార్ ఆనంద్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు భీమ్రాజ్ సురేష్ పరశురాం నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


## సెంచరీ కొట్టిన లయన్స్ క్లబ్ ‘అన్న దానం’



**నారాయణపేట అక్టోబర్ :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా శుక్రవారం వంద రోజులు పూర్తి చేసుకున్నది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది. లయన్ హారినారయన భట్టాడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్తా లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వారియర్స్ డిఫెన్స్ అకాడమీనీ అభినందించిన ఎస్పి



**నారాయణపేట అక్టోబర్ 9:** వారియర్స్ డిఫెన్స్ అకాడ మీ డైరెక్టర్ లయన్ డాక్టర్ శాంత ఆంజనేయులు ఆర్మీ శుక్రవారం ఎస్పి వినీత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఎస్పి వాటిని అభినందించారు, నారాయణపేట జిల్లాలో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకు న్న సందర్భంగా హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ద్వారా పేద ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ ఎస్ జి డి , అగ్నివీర్ ఆర్మీ తదితర ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్ అందిస్తున్న విష యాన్ని ఎస్పీ కి వివరిం చారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించి, వారు దేశానికి సేవ చేసే అవకాశాలను సాధించేలా అకాడమీ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి చర్చించారు.మా అకాడమీ గురించి తెలుసుకొని, విలు వైన సమయాన్ని కేటాయిం చి, మా సేవా కార్యక్రమాల గురించి చర్చించడానికి అవకాశం కల్పించిన ఎస్పీ డాక్టర్ వినీత్ కి వారియర్స్ డిఫెన్స్ అకాడమీ తరఫున నిర్వాహకులు శాంత ఆంజనేయులు ధన్యవాదా లు తెలిపారు

## అశ్వరావుపేటకు బయలు దేరినజిల్లా జూనియర్ బాలికలకబడ్డీ జట్టు




**నారాయణపేట అక్టోబర్ 9:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఈ నెల 10 నుంచి 13 వరకు జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నమెంట్ కు నారా యణపేట జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ జట్టు శుక్రవారం అశ్వరావుపేటకు బయలుదేరినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నార వెంకటప్ప తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బొంత నరసింహులు కోశాధికారి కార్తీక్ ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలన్నారు అనంతరం క్రీడాకారినులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఫోటో రైట్ అప్:8.అశ్వరావు పేటకు బయలుదేరిన పేట బాలికల జట్టు

## ప్రజావాణిలో దివ్యాంగుడి విజ్ఞప్తికి స్పందించి బ్యాటరీ వాహనం అందజేత..



**( లోకల్ గైడ్ 9కామారెడ్డి ప్రతినిధి ) :** ప్రజావాణి కార్యక్రమంలో బిచ్కుంద మండలానికి చెందిన దివ్యాంగుడు గండ మల్లా గంగాధర్, చేసిన విజ్ఞప్తికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ సమీపంలో ఆయనకు బ్యాటరీ విల్ చైర్ అందజేశారు. ప్రజావాణికి వచ్చిన దివ్యాంగుడు తన ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు వివరించి, తన రోజువారీ అవసరాలకు, జీవనోపాధికి ఉపయోగపడేలా బ్యాటరీ వాహనం అందించాలని కోరారు. ఆయన పరిస్థితిని సానుకూలంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, మరుసటి రోజు కలెక్టరేట్‌కు పిలిపించి బ్యాటరీ వాహనాన్ని అందజేశారు. ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, అర్హులైన వారికి అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి డి డబ్ల్యుఓ వెంకటేష్, పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లిలో నాగులమ్మ తల్లికి మహిళల ప్రత్యేక పూజలు

**సమృద్ధిగా వర్షాలు కురవాలి.. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి!**



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రైతుల సుభిక్షాన్ని ఆకాంక్షిస్తూ గేట్ కారేపల్లి గ్రామ మహిళలు నాగులమ్మ తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గేట్ కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కొలువైన నాగులమ్మ తల్లి విగ్రహం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, పసుపు, కుంకుమ, గంధంతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమృద్ధి వర్షాల కోసం మహిళల ప్రార్థనలు

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని మహిళలు నాగులమ్మ తల్లిని వేడుకున్నారు. రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కి పంటలు పుష్కలంగా పండాలని, అన్నదాతల ఇళ్లలో సిరిసంపదలు వెల్లివిరియాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఇంటా ఆనందం నిండాలని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఆకాంక్ష

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని మహిళలు నాగులమ్మ తల్లిని ప్రార్థించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో గేట్ కారేపల్లి గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.




**నారాయణపేట అక్టోబర్ 9 :** జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి రైతులకు ఇబ్బం దులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించా రు.జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అధ్యక్షతన పత్తి కొనుగోళ్ల నిర్వహణపై సమీ క్ష సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పత్తి కొనుగోళ్ల సమయంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. పత్తి విక్రయానికి వచ్చే రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే సమయంలో నిర్ణీత సమయ పరిమితిని అమలు చేసినప్పటికీ, పత్తి స్వీకరణ, చెల్లింపుల ప్రక్రియకు అవసరమైన సమయాన్ని పొడిగించే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పత్తి లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిగణనలోకి తీసుకుని కొనుగోళ్ల నిర్వహణలో సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు.వ్యవసాయ, మార్కె టింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర మౌలిక సదుపాయా లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించా రు. ముఖ్యంగా పత్తి రైతుల వివరాలు, వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటి కప్పుడు నమోదు చేయాల ని, డేటా అందుబాటులో లేకపోవడం వల్ల రైతుల రిజిస్ట్రేషన్, చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చూడా లని ఆదేశించారు.ప్రతి జిన్నింగ్ మిల్లుకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, రైతులకు అవసరమైన సహకారం అందించాలని సూచించా రు. మిల్లులకు వచ్చిన రైతుల వివరాలు ఆన్‌లైన్ లో అందుబాటులో లేకపో యినా, సంబంధిత అధికా రులతో సమన్వయం చేసుకుని రిజిస్ట్రేషన్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పత్తి రవాణాలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రవాణా శాఖ, సంబంధిత విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పత్తి కొను గోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించా రు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి బాలమణి, తూనికలు, కొలతల శాఖ అధికారి సత్యనారాయణ, సీసీఐ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ దిలీప్, సీసీఐ ఇన్‌చార్జ్‌లు అనూష, సంజీవ్ యాదవ్, అనిల్ మిశ్రా, సీఐ శివ శంకర్, స్థానిక మార్కెట్ యార్డ్ కార్యదర్శి భారతీ, సూపర్‌వైజర్ లక్ష్మణ్, జిన్నింగ్ మిల్లుల యజమానులు శ్రీనివాస్, పవన్ లాహోటి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# పరిశ్రమల స్థాపనకు అనుమతులు సకాలంలో మంజూరు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను.




**నారాయణపేట అక్టోబర్ 9:** నారాయణపేట జిల్లా పరి శ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శు క్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహ క కమిటీ, టీఎస్-ఐపాస్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల స్థాపన కు వచ్చిన దరఖాస్తులు, వివిధ శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న అనుమతులు, పారిశ్రామికవేత్తలకు అందించాల్సిన సేవలు, అనుమతుల మంజూరు ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అద నపు కలెక్టర్ శ్రీను మాట్లా డుతూ రాష్ట్రంలో పారిశ్రా మిక అభివృద్ధిని ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం అమ లు చేస్తున్న టీఎస్-ఐపాస్ విధానం ప్రకారం పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేసే విషయం లో అనవసర జాప్యాన్ని నివారించాలని, దరఖా స్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ప్రభు త్వ శాఖల నుంచి అందా ల్సిన సేవలు పారదర్శకం గా, వేగవంతంగా అందేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపా రు.పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖల నుంచి పొందాల్సిన అను మతులు, ధ్రువపత్రాలు, ఇతర సేవల విషయంలో దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని దరఖాస్తు ల స్థితిగతులను ఎప్పటిక ప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్ లో ఉన్న అంశాలను త్వరి తగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, నూతన పరిశ్రమల స్థాప నకు అవసరమైన సహకా రం అందించాలని పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించి 16 యూని ట్లు, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించి 5 యూనిట్లు మంజూరైనట్లు జిల్లా అదన పు కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన పారిశ్రామికవే త్తలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయాలని సూచించారు.జిల్లాలో పారి శ్రామిక రంగం అభివృద్ధి చెందడం ద్వారా పెట్టుబడు లు పెరగడంతో పాటు స్థాని కంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ దిశగా సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేస్తూ, పరిశ్రమల స్థాప నకు సంబంధించిన ప్రక్రియ ను మరింత సమర్థవం తంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమా వేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్ గౌడ్, డీ ఆర్డీవో వెంకట్ రాములు, ఎల్ డీ ఎం సురేష్ ఆత్రేయ, ఏ ఎం వి ఐ సాయితేజ్ రెడ్డి, అటవీ శాఖ అధికారి రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్, విద్యుత్ శాఖ అధికారి రాజు నాయక్, ఏ సీ టీ వో సునీల్ సచిన్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీను

# కబడ్డీ సంబరాలకు అశ్వారావుపేట సిద్ధం!

**ఈ నెల 10, 11, 12 తేదీల్లో 52వ రాష్ట్ర స్థాయి అండర్-20 బాలికల కబడ్డీ పోటీలు**

**పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు**

**మినీ క్రీడా మైదానంలో ఏర్పాట్లు ముమ్మరం..**

**క్రీడాకారిణులకు ఘన స్వాగతం**




**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** అశ్వారావుపేట గడ్డపై రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలకు వేళయింది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసే ప్రతిభావంతులైన క్రీడాకారిణులతో అశ్వారావుపేట మినీ క్రీడా మైదానం సందడిగా మారనుంది. ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 52వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-20 బాలికల జూనియర్ కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధమైంది. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మార్గదర్శకత్వంలో, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఈ పోటీల బాధ్యతలను భుజస్కంధాలపై వేసుకొని ఏర్పాట్లను ముమ్మరం చేశారు.

అశ్వారావుపేటకు గర్వకారణం

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తమ నియోజకవర్గ కేంద్రం వేదిక కావడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే క్రీడాకారిణులకు, అధికారులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, భోజనం, రవాణా తదితర మౌలిక వసతులను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని అధికారులను, నిర్వాహక కమిటీని ఆదేశించారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని, ముఖ్యంగా బాలికలు క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ముందుండి నడిపిస్తున్న జూపల్లి రమేష్ బాబు

ఈ మహా క్రీడా ఈవెంట్‌ను విజయవంతం చేసే బాధ్యతను మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు తన భుజాలపై వేసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మైదానం ఆధునీకరణ, ఫ్లడ్ లైట్ల ఏర్పాటు, క్రీడాకారుల బస కేంద్రాల పర్యవేక్షణ వంటి అన్ని పనులను స్వయంగా సమీక్షిస్తూ ఏర్పాట్లను పరుగులు పెట్టిస్తున్నారు. అశ్వారావుపేట ఆతిథ్యం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నారు. ఈ ?క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, స్థానిక క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో కదిలి ఈ 3 రోజుల కబడ్డీ పండుగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నిర్వాహకులు కోరారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారిణుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## మోడల్ స్కూల్ గర్రెపల్లిలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గర్రెపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత కూడా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినిలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, ఐకమత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. మేడం మాట్లాడుతూ వర్షాకాలం తర్వాత చెరువులు నీటితో నిండుతాయి. చెరువుల గట్లపై పూసిన రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి పూజించడం, ఆ తర్వాత వాటిని నీటిలో నిమజ్జనం చేయడం వెనుక చెరువులను కాపాడుకోవడం, నీటిని శుద్ధి చేయడం అనే గొప్ప పర్యావరణ రహస్యం ఉంది అని చెప్పారు విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల విశిష్టతను భావితరాలకు అందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ముదిరెడ్డి రామిరెడ్డికి పీహెచ్.డీ.

నూతన మధుమేహ నిరోధక సమ్మేళనాలపై పరిశోధనకు గీతం యూనివర్సిటీలో డాక్టరేట్



**పఠాన్ చేరు, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ముదిరెడ్డి రామిరెడ్డి పీహెచ్.డీ.కి అర్హత సాధించారు. ‘కొత్త ఆల్ఫా గ్లూకోసిడేస్ నిరోధకాలుగా బెంజిసోక్సాజోల్, సిన్నమోహైడ్రాజైడ్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధ మూల్యాంకనం’ అనే అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని పరిశోధన మార్గదర్శకులు, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. డాక్టర్ రామిరెడ్డి పరిశోధన సంభావ్య మధుమేహ నిరోధక ఏజెంట్లుగా కొత్త బెంజిసోక్సాజోల్-ట్రైజోల్, సిన్నమోహైడ్రజైడ్ ఉత్పన్నాల అభివృద్ధిపై దృష్టి సారించింది. సంశ్లేషణ చేసిన సమ్మేళనాలు ఆశాజనకమైన ఆల్ఫా-గ్లూకోసిడేస్ నిరోధక క్రియాశీలతను ప్రదర్శించాయని, పలు అభ్యర్థులు ప్రామాణిక ఔషధం అకార్బోస్ కంటే బలమైన క్రియాశీలతను కనబరిచాయని తెలిపారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్-సిలికో ఏడిఎంఈ/టాక్ అధ్యయనాలు వాటి అనుకూల బంధన పరస్పర చర్యలు, ఫార్మకోకైనటిక్ లక్షణాలను బలపరిచాయని వివరించారు. ఈ ఫలితాలు మధుమేహ నిర్వహణకు చికిత్సా అభ్యర్థులుగా ఈ నూతన మాలిక్యులర్ స్కాఫోల్డ్ ల సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయని పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. పరిశోధన అంతటా మార్గనిర్దేశనం చేసిన ప్రొఫెసర్ రాంబాబును కూడా ప్రశంసించినట్లు ప్రకటనలో తెలిపారు.

# క్రికెట్ క్రీడాకారులను ప్రీమియర్ లీగ్ ప్రారంభం.

**హాజరుకానున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు పూర్తి.**

**రూ.లక్ష ప్రథమ బహుమతి రూ.50 వేలు ద్వితీయ బహుమతి.**

**బాకం సాయికిరణ్ మరో ముందడుగు. యువత కోసం ప్రత్యేక కార్యాచరణ.**



**పెద్దపెల్లి జిల్లా అక్టోబరు 9 (లోకల్ గైడ్) :** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతోపాటు క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్పీఎల్) సీజన్--2కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం, 10న సుల్తానాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో లీగ్ ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ తన సొంత ఖర్చులతో యువత కోసం మరో ముందడుగు వేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.50 వేల నగదు అందించనున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎల్ ఆర్గనైజర్లు సందీప్, తోపాటు తదితరులున్నారు.

## మదీనగూడ డివిజన్‌లో ఘనంగా "అంగన్ మిలన్ సేవా"

**-ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని బీజేపీ సేవా కార్యక్రమం**

**-ముఖ్య అతిథిగా డాక్టర్..అజిత్ కుమార్ సేనాపతి**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ - 2026లో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని మదీనగూడ డివిజన్‌లో "అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మదీనగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వై. రాజు యాదవ్ ఆధ్వర్యంలో గంగారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, కేంద్ర ప్రభుత్వం నుండి అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ గురించి చర్చించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాతో సత్కరించి, చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి హాజరయ్యారు. వారితో పాటు మేరీ, సీనియర్ నాయకులు దేవల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, సత్యనారాయణ రాజు, ఓబీసీ మోర్చా నాయకులు సురేష్ కుర్మ, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రామ్ రెడ్డి, రామ్మోహన్, శేఖర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, స్వామి, నరసింహ యాదవ్, రాజు ముదిరాజ్, దేవేందర్, దేవేందర్ రావు, పాలెం శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమాచార హక్కు చట్టాన్ని నల్లగొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల కృషి వల్లనే జిల్లాకు అవార్డు వచ్చింది.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సమాచార హక్కు చట్టాన్ని నల్గొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా అధికారులు ,పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల కృషి వల్లనే జిల్లాకు అవార్డు వచ్చిందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1) బి కింద సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను శుక్రవారం జిల్లా కలెక్టర్ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల చేతులమీదుగా అవార్డుతో పాటు, జ్ఞాపికను అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అధికారులు , సిబ్బంది, ఆయా శాఖలలో సమాచార హక్కు చట్టాన్ని అమలు చేస్తున్న పి ఐ ఓ లు, ఏపీఐవోల కృషి వల్లనే ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు. అలాగే సమాచార హక్కు చట్టం కింద కేసులను పరిష్కరించడంలో కూడా నల్గొండ జిల్లా రాష్ట్రంలో 2 వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అధికారులందరూ ఇంకా బాగా పని చేస్తే కేసుల పరిష్కారంలో మొదటి స్థానంలో నిలుస్తామని, ఆ విధంగా అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.

## ప్లాస్టిక్ నిర్మూలన భాగంగా 61ప్లేట్స్ విరాళం



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 09 (లోకల్ గైడ్) :** శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అభయాం ఒజనేయ స్వామి దేవాలయం శాస్త్రి నగర్ లో ఉత్తర నక్షత్రం సందర్భంగా పడిపూజ అన్నదాన కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన భాగంగా 61ప్లేట్స్ విరాళం పూసాల స్రవంతి రామకృష్ణ శ్రీ శివ సాయి డిజిటల్ కలర్ ల్యాబ్ అండ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాయిరి మహేందర్, 14 వార్డ్ కౌన్సిలర్ వేగోళం అబ్బాయి గౌడ్, మురళీధర్ గురుస్వామి, సాయి ఆలయ పురహితులు, గూడా రమేష్ శర్మ అయ్యగారు, ఉత్తం రవి, వెంకన్న, కుమార్ కిషోర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

**- శివసాగర పాఠశాలలో సంప్రదాయబద్ధంగా సంబరాలు**

**- ఆటపాటలతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం**




**లోకల్ గైడ్/తాండూర్ :** తాండూర్ పట్టణంలోని శివసాగర పాఠశాలలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ మేరకు,బతుకమ్మ వేడుకలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అగనూర్ కిరణ్ కుమార్, డైరెక్టర్ ఉదయ్ శంకర్ పటేల్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంసీ, యూనిసెఫ్ ఇండియా భాగస్వామ్యంతో చైల్డ్ ఫ్రెండ్లీ సేఫ్ సైబరాబాద్‌పై సమావేశం

**సీఎంసీ ప్రధాన కార్యాలయంలో "జూనియర్ సిటిజన్స్" కార్యక్రమం, చైల్డ్ రైట్స్ సెక్రటేరియట్ సెల్ ప్రారంభం**





**సైబరాబాద్, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, యూనిసెఫ్ ఇండియా సహకారంతో సిఎంసి ప్రధాన కార్యాలయంలో "జూనియర్ సిటిజన్స్: ఎ చైల్డ్-ఫ్రెండ్లీ అండ్ సేఫ్ సైబరాబాద్" అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి యూనిసెఫ్ ఇండియా డిప్యూటీ రిప్రజెంటేటివ్ (ప్రోగ్రామ్స్) జెస్పర్ మోలర్, చీఫ్ ఆఫ్ ఫీల్డ్ సర్వీసెస్ సోలెడాడ్ హెర్రెరో, యూనిసెఫ్ హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీస్ డాక్టర్ జెలాలెమ్ బి.టాఫెస్సే, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనీకుట్టి జార్జ్ హాజరయ్యారు. సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, అదనపు కమిషనర్ వి.వి.ఎల్. సుభద్రా దేవి, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, వివిధ శాఖల అధిపతులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ జి.శ్రీజన మాట్లాడుతూ..పిల్లలు, కిశోరులను జూనియర్ సిటిజన్స్‌గా గుర్తిస్తూ నగర ప్రణాళికలో వారి అవసరాలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. వీధులు, పార్కులు, పాఠశాలలు, ప్రజా ప్రదేశాలు, రవాణా, నీరు-పారిశుధ్యం, భద్రత వంటి అంశాల్లో పిల్లలకు అనుకూల విధానాలు ప్రవేశపెడతామని తెలిపారు. ప్రతిపాదిత కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ మూడు జోన్ లలో పిల్లలతో క్రమబద్ధమైన సంప్రదింపులు జరిపి, వారి సూచనలను జూనియర్ సిటిజన్స్ చార్టర్ ఆఫ్ ఆస్క్స్ రూపంలో రూపొందించి, వార్డు ప్రణాళికలు, బడ్జెట్ ప్రతిపాదనలు, శాఖల కార్యాచరణ ప్రణాళికల్లో చేర్చుతామన్నారు. ఇది ఒక్కసారి కార్యక్రమంగా కాకుండా నిరంతర సంస్థాగత ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం సీఎంసీ ప్రధాన కార్యాలయంలో చైల్డ్ రైట్స్ సెక్రటేరియట్ సెల్‌ను కమిషనర్, యూనిసెఫ్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సెల్ బాలల హక్కులు, చైల్డ్-ఫ్రెండ్లీ పట్టణ పరిపాలన కార్యక్రమాలను నిరంతరం సమన్వయం చేసే సంస్థాగత వేదికగా పనిచేయనుంది.

## నూతన బార్ కు దరఖాస్తు చేసుకోవాలి ఎక్సైజ్ అధికారి డీ. ముకుందరెడ్డి తెలిపారు




**లోకల్ గైడ్ 9కామారెడ్డి ప్రతినిధి :**కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతమైనది. రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ సి . హరి కిరణ్ ఆదేశాల మేరకు సెలవు దినములు లో దరఖాస్తులు తీసుకొనుటకు ప్రభుత్వ ప్రత్యేక అనుమతి మంజూరు చేసినది. దరఖాస్తుదారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ సెలవు దినాలైనా అక్టోబర్( 10 )రెండవ శనివారం మరియు( 11 )ఆదివారం ఉదయం 10.30 నుండి 5.30 సాయంత్రం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపినారు. నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఇప్పటివరకు ( 20 ) దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫారం-1 ఏ, ద్వారా రూ.1 లక్షను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు. దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఆబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన బార్‌కు సంబంధించి సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ పన్నును ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

## ప్రజా క్షేమమే లక్ష్యంగా పోరాడుతున్న నాయకుడు.. మారబోయిన రవి యాదవ్

**-రాబోయే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో**

**-గెలిపించుకుందాం.. బీఆర్ఎస్ నాయకురాలు..ఆర్ అనిత**




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రజా క్షేమమే తన క్షేమంగా భావిస్తూ, ప్రజల పక్షాన నిత్యం పోరాడుతున్న నాయకుడు మన రవి యాదవ్ ని బీఆర్ఎస్ నాయకురాలు ఆర్. అనిత కొనియాడారు. ఆయన చేస్తున్న నిరంతర సేవ, ప్రజల కోసం పడుతున్న తపన ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన సీనియర్ నాయకుడిగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం రవి యాదవ్ ఎల్లప్పుడూ ముందుంటారని నాయకులు గుర్తుచేశారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పన, నీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటం స్థానిక ప్రజలకు ఎంతో భరోసానిస్తోందని అన్నారు. రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు, అభిమాని ఏకమై ఉద్యమ నాయకుడి కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ముందుకు వెళదాం, భారీ మెజార్టీతో మారబోయిన రవి యాదవ్‌ను కార్పొరేటర్‌గా గెలిపించుకుందాం అని ఆర్.అనిత కార్యకర్తలను ఉత్సాహం నింపారు. ప్రజల మనిషిగా, ప్రజలలో ఒకడిగా ఉంటూ సేవ చేస్తున్న రవి యాదవ్ గెలుపు కోసం ప్రతి గడపకు వెళ్లి ఆయన చేసిన సేవలను వివరిద్దామని, పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు ఆర్. అనిత పేర్కొన్నారు.

## పూల పండుగ.. బతుకమ్మ సంబరాలు!

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు.**

**- ప్రిన్సిపాల్ బ్యూలా ఆధ్వర్యంలో విద్యార్థినుల ఆటపాటల సందడి.**



**లోకల్ గైడ్/బంట్వారం:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు బంట్వారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో అలరించారు. బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. పూలతో బతుకమ్మ.. ఆటపాటలతో సందడి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పూల సోయగాలు, సంప్రదాయ దుస్తులు, బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ఉన్న విశిష్టతను చాటిచెప్పేలా వేడుకలు కొనసాగాయి. భావితరాలకు సంప్రదాయాల పరిచయం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్యూలా మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలను విద్యాసంస్థల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తెలుస్తుందని తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐక్యతాభావం పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మన పండుగల విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పూలవనాన్ని తలపించింది. ఆటపాటల నడుమ బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

## పూల పండుగతో పాఠశాలలో సందడి.

**- శ్రీవాణి విద్యా మందిర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**





**లోకల్ గైడ్ /తాండూర్:** పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ మేరకు,మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశా కరస్పాండెంట్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మంజుల, విగ్నేశ్వరి, లలన, మెరీల, జగదేవి, స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో లాడ్జిలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**-రికార్డులు సరిగా నిర్వహించకుంటే, మైనర్లను అనుమతిస్తే కఠిన చర్యలు**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి పోలీసు బృందాలు లాడ్జిలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. చందానగర్ పోలీసులు తమ బృందంలోని సబ్-ఇన్‌స్పెక్టర్లు, రాత్రి విధుల అధికారులతో కలిసి పరిధిలోని పలు లాడ్జిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాడ్జిలలో గదులు బుక్ చేసుకున్న వారి వివరాలు, వారి రికార్డులు, ఆధార్ కార్డులు తదితర గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను నిర్దేశిత రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారా, లేదా అని తనిఖీ చేశారు. అలాగే లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు పనిచేస్తున్నాయా, ఫుటేజీని భద్రపరుస్తున్నారా అనే అంశాలను కూడా పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా కొన్ని లాడ్జిలలో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడాన్ని గుర్తించినట్లు సమాచారం. రికార్డులు సరిగా నిర్వహించని, నిబంధనలకు విరుద్ధంగా మైనర్లను అనుమతించిన, గుర్తింపు పత్రాలు లేకుండా గదులు కేటాయించిన యజమానులు, మేనేజర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 9 (లోకల్ గైడ్) :** స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. 10 ఏళ్ల బాలుర విభాగంలో జె శ్రేయన్ గౌడ్ 60 మీటర్ల పరుగు పందెం, బి. మహంత్ కృష్ణ లాంగ్ జంప్‌లో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ఈ నెల 11న ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ సత్యనారాయణను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా కస్టమ్ మిల్లింగ్ బియ్యం పంపిణీ పూర్తి చేయాలికామారెడ్డి జిల్లా





**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. తెలిపారు (లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి ) :** లింగంపేటలోని ఉమా మహేశ్వర్ రైస్ మిల్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తనిఖీ చేసి, మిల్లులో జరుగుతున్న ధాన్యం మిల్లింగ్ ప్రక్రియతో పాటు కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) పంపిణీ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం మిల్లింగ్ కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు సరఫరా చేయాల్సిన సీఎంఆర్ బియ్యం నిల్వలు, ఇప్పటివరకు పంపిణీ చేసిన బియ్యం పరిమాణం, ఇంకా పెండింగ్‌లో ఉన్న బియ్యం వివరాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సీఐ, పౌర సరఫరాల సంస్థకు బియ్యం సరఫరా పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, బియ్యం పంపిణీకి సంబంధించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు తమకు కేటాయించిన సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. బియ్యం సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## బతుకమ్మ పాటలతో మార్మోగిన వాగొడ్డు తండా పాఠశాల

**హెడ్‌మాస్టర్ భూక్య వీరన్న ఆధ్వర్యంలో విద్యార్థుల బతుకమ్మ సంబరాలు**




**టేకులపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** టేకులపల్లి మండలం వాగొడ్డు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య వీరన్న ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ సంబరాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మా మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే ప్రత్యేక పండుగ అని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే పండుగల విశిష్టతను తెలియజేయడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు భూక్య వీరన్న మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఐక్యత, సృజనాత్మకత, ప్రకృతి పట్ల ప్రేమ, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు మాలోతు రాణి, ఉపాధ్యాయులు మాలోతు చైతన్య, బాణోతు భానుప్రియతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు






**ఖమ్మం : లోకల్ గైడ్ :** తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నారాయణ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు . రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు , సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల సందడి , ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది . ఈ సందర్భంగా విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు . మన పండుగల విశిష్టతను భావితరాలకు అందించడం , విద్యార్థుల్లో ప్రాంతీయ సంస్కృతి పట్ల గౌరవం , ఐక్యతాభావాన్ని పెంపొందించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు . మన సంస్కృతి మన గౌరవం -- మన సంప్రదాయాలు మన వారసత్వం అనే సందేశంతో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి . సంప్రదాయాల పరిరక్షణకు , విద్యార్థుల సమగ్ర వికాసానికి నారాయణ పాఠశాల కట్టుబడి ఉందని ఖమ్మం నారాయణ విద్యా సంస్థల ఏ.జి.ఎం ఎస్.రాంకీ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి కుమార్ , కో ఆర్డినేటర్స్ ప్రవీణ్ కుమార్ , వినోద లక్ష్మి , నీలిమ , పాఠశాల ప్రిన్సిపల్ జి. నవీన్ కుమార్ , పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తల్లిదండ్రుల పాల్గొని విజయవంతం చేశారు .

## వికారాబాద్ మెడికల్ కాలేజీలో కనీస వసతులు కరువు

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధ్వజం**




**లోకల్ గైడ్ వికారాబాద్:జిల్లా బ్యూరో :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. బి ఆర్ యస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన కాలేజీని సందర్శించి, వైద్య విద్యార్థినీ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో సమస్యల వలయం -- తాగునీరు కూడా కరువే! అనంతరం ఆయన మాట్లాడుతూ.. కనీసం తాగడానికి స్వచ్ఛమైన నీరు కూడా అందించలేని స్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. హాస్టళ్లలో పారిశుద్ధ్యం క్షీణించిపోవడం, నాణ్యత లేని ఆహారం సరఫరా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సరైన బస్సు సదుపాయం, ల్యాబరేటరీ, లైబ్రరీ వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలు మాని సమస్యలు పరిష్కరించాలిస్థానిక ప్రజాప్రతినిధులు, స్పీకర్ గారు ఇప్పటికైనా రాజకీయ విమర్శలు పక్కనపెట్టి, వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ కాలేజీలోని మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి



**రాజేంద్ర నగర్, అక్టోబర్ 9, (లోకల్ గైడ్ ):** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న సామ రామ్మోహన్ రెడ్డి ఈరోజు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ను మైలార్దేవ్ పల్లిలోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు తెలపాలని ఎమ్మెల్యే ను కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పట్టభద్రులైన ఓటర్లందరూ తనకు ఓటు వేసి గెలిపించేలా తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా సామ రామ్మోహన్ రెడ్డి అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై నమ్మకంతో ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. అందుకోసం మీ సహకారం, నియోజకవర్గంలోని పట్ట భద్రులచే ఓటు వేయించేలా సహకారం అందించాలని కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నియోజకవర్గంలోని పట్ట భద్రులందరి ఓటు వేసేలా కృషి చేస్తానని భరోసా కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## గుండెపోటుతో నేనావత్ చందర్ నాయక్ మృతి





**కడ్తాల్, అక్టోబర్ 9 (లోకల్ గైడ్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ చందర్ నాయక్ (40) గురువారం రాత్రి 2 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆయన అకాల మరణం తండావాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. విషయం తెలిసిన వెంటనే లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ స్థానిక సర్పంచ్ సేవ్యా నాయక్ మృతుని నివాసానికి చేరుకున్నారు. చందర్ నాయక్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మానవతా దృక్పథంతో రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 5,000, స్థానిక సర్పంచ్ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీను నాయక్, రాజు నాయక్, చాంది, లక్ష్మణ్ నాయక్, నాగార్జున నాయక్, గోపి, మాజీ ఉపసర్పంచ్ పాండు, మాజీ వార్డు సభ్యుడు శంకర్ నాయక్, కిషన్ నాయక్, హరి, హరియా, బద్యా, శీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్నికలలో టీఆర్పీ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రచారం

-మియాపూర్, హెచ్‌సీయూ డిపోల్లో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరిన నేతలు




**మియాపూర్, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు మియాపూర్-1, మియాపూర్-2, హెచ్‌సీయూ డిపోల వద్ద ప్రచారం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులను కలిసి యూనియన్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని నాయకులు గుర్తుచేశారు. యూనియన్ ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయించేందుకు కృషి చేస్తామని మల్లన్న హామీ ఇచ్చినట్లు కార్మికులకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, నర్సింగ్ రావు శేరిలింగంపల్లి సెక్రటరీ జి.కురుమూర్తి ముదిరాజ్, శేరిలింగంపల్లి మైనార్టీ అధ్యక్షుడు ఖాన్ సాబ్, మియాపూర్-1 డిపో ఉద్యోగి శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలోనే పరమార్థం ఉందని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన మానవ సేవ -జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్



**కడ్తాల్ అక్టోబర్ 9 లోకల్ గైడ్ :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్‌లి కడ్తాల్ మండల కేంద్రంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవలోనే పరమార్థం ఉందని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన మానవ సేవ అని అన్నారు. దశరథ్ నాయక్ స్వయంగా అన్నదాన కౌంటర్ వద్ద నిలబడి, నిరుపేదలకు, బాటసారులకు, కూలీలకు ఆప్యాయంగా భోజనాన్ని వడ్డించారు. ఆయన దివంగత కుమారుడు జర్పుల రాధాకృష్ణ స్మారకార్థం ఏర్పాటు చేసిన 'జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు గా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగిస్తున్నారు. నిత్యం వందలాది మంది ఆకలి తీరుస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం ఎండ, వాన అనే తేడా లేకుండా నిరంతరాయంగా సాగుతుండటం విశేషం. ఈ సందర్భంగా కడ్తాల్ స్థానికులు మాట్లాడుతూ పదవుల్లో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతూ,తన కుమారుడి జ్ఞాపకార్థం మండలంలో ఎవరూ ఆకలితో అలమటించకూడదనే మహోన్నత ఆశయంతో దశరథ్ నాయక్ చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. అన్నదానంతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తుందని అభినందించారు.

## మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించాలి

**మ్యాగ్నెట్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి వాజిద్ పాషా**

**మాగ్నెట్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు**





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్నగర్ పట్టణంలోని మ్యాగ్నెట్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మను ఏర్పాటు చేసి ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం. పాఠశాల కరస్పాండెంట్ వాజిద్ పాషా మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రత్యేక అని తమ సంస్కృతి సంప్రదాయాలను వచ్చే తరానికి అందించే విధంగా ప్రతి పండుగను మా పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వాజిత్ పాషా తో పాటు కరికులం డైరెక్టర్ వినోద్ పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ వైస్ ప్రిన్సిపల్ ఆసిఫ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయ పరిజ్ఞాన పెంపునకు నల్సార్ --తెలంగాణ పోలీస్ అకాడమీ మధ్య ఒప్పందం

పోలీస్ అధికారులకు ప్రత్యేక శిక్షణ..
కోర్సు పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు





**గండిపేట, అక్టోబర్ 8 (లోకల్ గైడ్):** పోలీస్ అధికారుల్లో న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు, వారి వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ ఏకశిల భవనంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్, నల్సార్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కృష్ణ దేవరావు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా పోలీస్ అధికారులకు చట్టాలు, న్యాయపరమైన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు, వారి వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించనున్నారు. ముఖ్యంగా పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఇండక్షన్ ట్రైనీ ఆఫీసర్లకు న్యాయపరమైన అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు, సంబంధిత కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన వారికి న్యాయ విద్యకు సంబంధించిన సర్టిఫికెట్లు అందించేలా కార్యక్రమాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుత నేర పరిశోధన, చట్టాల అమలు, న్యాయ ప్రక్రియలు, కేసుల దర్యాప్తు వంటి కీలక అంశాల్లో పోలీస్ అధికారులు మరింత నైపుణ్యం సాధించేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడనుంది. చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా అధికారులు తమ విధులను మరింత సమర్థవంతంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది.ఈ కార్యక్రమంలో నల్సార్ ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ బాలకృష్ణ, పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు కవిత, వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్‌తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్లు (ఏడీలు), డీఎస్పీలు, న్యాయశాస్త్ర అధ్యాపకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లేక పస్తులుంటున్న కూలీలు.. తక్షణమే ఉపాధి కల్పించాలి!

**వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్.. 200 రోజుల పని, రోజుకు రూ.700 కూలి ఇవ్వాలని వినతి**




**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు లేక అల్లాడుతున్న కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించి కూలీలకు పని కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో గ్రామాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు పంటలు సాగు చేయకపోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా జనవరి వరకు వ్యవసాయ పనులు లభించేవని, ప్రస్తుతం ఉపాధి లేక కూలీలు పట్టణాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. అక్కడ కూడా పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీబీ-జీ రామ్‌జీ పథకం కింద ఉపాధి పనులు ప్రారంభించాలని, ఏడాదికి 200 రోజుల పని, రోజుకు రూ.700 కూలి కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనుల్లో కొలతలు, రోజుకు రెండుసార్లు ఫొటోలు తీయాలనే నిబంధనలు కూలీలకు ఇబ్బందికరంగా మారుతున్నాయని అన్నారు. వీబీ-జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి, కూలీల పని హక్కును పరిరక్షించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి కూలీకి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేక ఇబ్బందులు పడుతున్న పేద కూలీలను గుర్తించి, వారికి తక్షణమే ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్, నాయకులు చల్లా మల్లమ్మ, శనగ రాంబాబు, జి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లిలో ఘనంగా పోషణ్ మాహ్ కార్యక్రమం

**గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి**




**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** అశ్వారావుపేట ప్రాజెక్టు పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్‌కు చెందిన ఉట్లపల్లి గ్రామంలో శుక్రవారం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా అధికారులు గర్భిణులు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని, పోషక విలువలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలు ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వివరించారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చని, అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ?కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పెద్దలు వారిని ఆశీర్వదించారు. ?ఈ వేడుకలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఐసీడీఎస్ సీడీపీఓ ముత్యమ్మ, సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఎ. దేవారాణి, టి. మంగ, బి. కేదారేశ్వరిలతో పాటు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మి






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్, అక్టోబర్ 9 (లోకల్ గైడ్) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోనీ ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 30 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి శుక్రవారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ జరుపుకోవడం, పూలను దేవతలా భావించి పూజించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమన్నారు... మన పూర్వీకులు మనకు ఇచ్చిన సంస్కృతి సాంప్రదాయాలను ఈ తరంకు తెలియజేసేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు.. ప్రతి ఒక్కరూ దసరా సెలవుల్లో గ్రామాలకు వెళ్లి నానమ్మ అమ్మమ్మ లు చెప్పే ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని విద్యార్థినులను ఉద్దేశించి అన్నారు. దేవుడిచ్చిన శక్తితో మా ఊపిరి ఉన్నంతవరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజానికి పేద ప్రజలకు సహాయం చేస్తూనే ఉంటామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల ,మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ దృష్ట్యా సైబరాబాద్ ట్రాఫిక్ ఆంక్షలు..ఆదివారం ఉదయం డైవర్షన్లు

-అక్టోబర్ 11న గచ్చిబౌలి పరిధిలో 5.00 నుండి 9.00 గంటల వరకు భారీ వాహనాలకు నిషేధం




**సైబరాబాద్, అక్టోబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** 9వ ఎడిషన్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ అక్టోబర్ 11, 2026 (ఆదివారం) ఉదయం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించనున్నారు. సీఎంసీ బాలయోగి స్టేడియం (గచ్చిబౌలి) నుండి విప్రో జంక్షన్ వరకు ఐఐఐటి జంక్షన్ మీదుగా 10 కిలో మీటర్లు దూరం, 2 కిలో మీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల రన్ జరగనుంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కార్యాలయం ట్రాఫిక్ అడ్వైజరీ (నెంబర్ 288/టి4, ట్రాఫిక్ అడ్మిన్, సైబరాబాద్ 2026) విడుదల చేసింది. "ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు (ఉదయం5:00 - 9:00 వరకు)" విప్రో జంక్షన్: విప్రో సర్కిల్ నుండి ఐఐఐటి టి జంక్షన్ వైపు వచ్చే వాహనాలు విప్రో సర్కిల్ వద్ద నానక్ రాంగూడ వైపు మళ్లించబడి ఓఆర్ఆర్ -గచ్చిబౌలిలో కలుస్తాయి. " ఐఐఐటి జంక్షన్" గచ్చిబౌలి నుండి ఐఐఐటి జంక్షన్ మీదుగా మసీద్ బండ, హెచ్ సియు, లింగంపల్లి వైపు వెళ్లే వాహనాలు ఐఐఐటి జంక్షన్ నుండి వ్యతిరేక దిశలో గచ్చిబౌలి స్టేడియం గేట్ నెంబర్ 2 వైపు మళ్లించబడి తిరిగి మసీద్ బండ, హెచ్ సియు, లింగంపల్లి వైపు వెళ్లే రెగ్యులర్ మార్గంలో కలుస్తాయి. " ఐఐఐటి జంక్షన్" లింగంపల్లి నుండి ట్రిబుల్ ఐటీ/గచ్చిబౌలి వైపు వచ్చే వాహనాలు హెచ్ సియు బస్ డిపో జంక్షన్ వద్ద మసీద్ బండ విలేజ్, బొటానికల్ గార్డెన్ జంక్షన్ (కుడి మలుపు), రాడిసన్ జంక్షన్ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ వైపు మళ్లించబడతాయి. "భారీ వాహనాలపై ఆంక్షలు" అక్టోబర్ 11, 2026 ఆదివారం ఉదయం 5:00 నుండి 9:00 గంటల వరకు గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని పై మార్గాల్లో ట్రక్కులు, లారీలు, డీసీఎంలు, గూడ్స్ క్యారియర్లు, ఆర్ఎంసి, వాటర్ ట్యాంకర్లు వంటి భారీ వాహనాలకు అనుమతి లేదు. ప్రజలు సహకరించి, తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సైబరాబాద్ కోరారు.

RNI NO.APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# దివి నుండి భువికి దిగివచ్చిన బతుకమ్మ

కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 9, (లోకల్ గైడ్) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీక అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే పండుగల విశిష్టతను తెలుసుకోవడంతోపాటు, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ గుత్తా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యతోపాటు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థినులకు తెలియజేస్తూ, మన సంప్రదాయాలను కాపాడుకోవాలనే భావనను వారిలో పెంపొందిస్తున్నామన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ వేడుకల్లో సందడి చేశారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్ , అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల లో బతుకమ్మ సంబరాలు

ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు






**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్ నగర్ భాగ్యనగర్ కాలనీ లో శుక్రవారం బతుకమ్మ పండుగను విద్యార్థినులు పాఠశాల ఉపాధ్యాయినులు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా పండుగ విశిష్ఠత ను తెలియ పరుస్తూ బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు. అని తెలియ పరచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ,వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తి తో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిపై అసత్య ప్రచారం తగదు

కాగాజ్‌ఘాట్ సర్పంచ్ బకారం శిల్పా నరసింహారెడ్డి ఖండన



**ఇబ్రహీంపట్నం/ మంచాల అక్టోబర్09( లోకల్ గైడ్ ) :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని, తప్పుడు వీడియోల ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాగాజ్‌ఘాట్ సర్పంచ్ బకారం శిల్పా నరసింహరెడ్డి పేర్కొన్నారు.... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు బస్సు ఎక్కి ప్రయాణికులతో ఆత్మీయంగా ముచ్చటించారని తెలిపారు. ఆ సమయంలో ప్రయాణిస్తున్న యువతి చేయి పట్టుకుని ఎంతో ఆప్యాయంగా పలకరించిన సందర్భాన్ని కొందరు కావాలనే వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు...హిందూ ధర్మంలో మహిళలను దేవతలుగా భావిస్తారని, ఇంట్లో ఆడబిడ్డతో సమానంగా చూస్తూ పలకరించిన ఘటనను రాజకీయ లబ్ధి కోసం దిగజార్చి మాట్లాడటం వారి సంస్కారహీనతకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, ఆడబిడ్డలను కించపరిచే విధంగా ఇలాంటిదుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రజాసేవలో ముందున్న ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర అచ్చయ్య కన్నుమూత

అచ్చయ్య మృతికి జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ ఈసం వీరస్వామి తదితరుల నివాళులు



**కారేపల్లి, అక్టోబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర అచ్చయ్య శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆయన స్వగ్రామమైన రొట్టెమాకు రేవు గ్రామంలో అచ్చయ్య పార్థివదేహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ ఈసం వీరస్వామి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు అచ్చయ్య పార్థివదేహం వద్ద నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుర్ర అచ్చయ్య మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని అచ్చయ్యకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# విజయవంతంగా టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభలు

జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేద్దాం: వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనపనూరి ప్రభాకర్ పిలుపు

ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యం

నూతన నియోజకవర్గ అధ్యక్షుడిగా నూనె హనుమంతరావు ఏకగ్రీవ ఎన్నిక






**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభలు అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో అశ్వారావుపేట కెమెలాయిడ్స్ గెస్ట్ హౌస్ లో విజయవంతంగా ముగిశాయి. యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనపనూరి ప్రభాకర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ సభకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ?సభనుద్దేశించి రాష్ట్ర అధ్యక్షుడు ఇనపనూరి ప్రభాకర్ సుదీర్ఘంగా ప్రసంగిస్తూ, ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వృత్తిపరమైన మెలుకువలు, యూనియన్ కార్యాచరణపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో, దేశంలో జర్నలిస్టులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వాటిని సమష్టిగా పరిష్కరించుకోవడానికి యూనియన్ బలమైన వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

**వ్యక్తిగత విభేదాలు వీడి ఐక్య పోరాటం చేయాలి**

జర్నలిస్టుల సంక్షేమం కోసం భవిష్యత్తులో రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ఇనపనూరి పిలుపునిచ్చారు. జర్నలిస్టులందరూ వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలు దిగివస్తాయని, ప్రభుత్వాలు ఇప్పటికే ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు విడతలవారీగా ఉద్యమాలకు సమాయత్తం కావాలని ఆయన ఉద్ఘాటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో త్వరలోనే మహాసభలు పూర్తి చేసి, జిల్లా స్థాయి మహాసభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ టీజేఎంయూలో సభ్యత్వం నమోదు చేసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.

**టీజేఎంయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

ఈ మహాసభల సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు ఇనపనూరి ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపి, బాధ్యతలను వివరించారు.అధ్యక్షులుగా నూనె హనుమంతరావు (అశ్వారావుపేట),ఉపాధ్యక్షులుగా రాయల పోలయ్య (అశ్వారావుపేట), సున్నం శ్రీనివాసరావు (దమ్మపేట), నీలం రాజేశ్వరి (దమ్మపేట) ?ప్రధాన కార్యదర్శిగా ఈసం విజయ్ (ములకలపల్లి), ?సహాయ కార్యదర్శులుగా నార్లపాటి సుబ్బారావు (అశ్వారావుపేట), ముళ్ళగిరి రమేష్ (అశ్వారావుపేట), కొరసా రామకృష్ణ (ములకలపల్లి) ?కోశాధికారిగా గంటా వెంకటేశ్వర్లు (ములకలపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వనమాల శ్రీను( దమ్మపేట), ?కార్యవర్గ సభ్యులుగా పెనుగొండ సత్యనారాయణ (అశ్వారావుపేట), దేవరాజు (అశ్వారావుపేట), గంగాధర శ్రీను (దమ్మపేట), అర్జున్ (అన్నపురెడ్డిపల్లి), తన్నీరు పవన్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ?జర్నలిస్టుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా పనిచేస్తామని, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్, జి ఉదయ రాఘవేంద్ర మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట చేనేతకు పూర్వ వైభవం తీసుకురా వాలి

చేనేత కార్మికుల నైపు ణ్యాభివృద్ధికి 8 లక్షల నిధులు

60 మంది చేనేత కార్మికులకు

40 రోజుల పాటు ఇకత్ నేత శిక్షణ.

కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట అక్టోబర్ 9 :** నారాయణపేట చేనేత వారసత్వాన్ని పరిరక్షించి, చేనేత చీరలకు మార్కెట్‌లో ఆదరణ పెంచడంతో పాటు కార్మికుల ఆదాయాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. ఇందులో భాగంగా నాబార్డ్ మంజూరు చేసిన రూ.8 లక్షలతో 60 మంది చేనేత కార్మికులకు 40 రోజుల పాటు ఇకత్ నేత శిక్షణ అందించనున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక పట్టణంలోని మూల హనుమాన్ మందిరం వద్ద గల ఘనశ్యామ్ సరోదే లూమ్స్‌ను సందర్శించి, శిక్షణ కార్యక్రమం అమలుపై సంబంధిత ప్రతినిధులతో చర్చించారు. చేనేత కార్మికుల నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత పెంపు, మార్కెటింగ్ అవకాశాల విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. నారాయణపేట చీరలు సంప్రదాయ నేతపద్ధతికి ప్రసిద్ధి చెందాయని, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్‌ను కూడా సాధించాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో చేనేత చీరల మార్కెట్‌లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణపేట చేనేత సంప్రదాయాన్ని కాపాడటం, చీరలకు మార్కెట్‌లో డిమాండ్ పెంచడం, కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా కలెక్టర్ సహకారంతో నాబార్డ్‌కు ఇకత్ నేత శిక్షణ ప్రతిపాదనను సమర్పించింది. ఈ ప్రతిపాదనకు స్పందించిన నాబార్డ్ శిక్షణ కార్యక్రమ నిర్వహణకు రూ.8 లక్షలు మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఘనశ్యామ్ సరోదే ఆధ్వర్యంలో 60 మంది చేనేత కార్మికులకు 40 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చే విషయమై చర్చించారు. ఆధునిక నేత పద్ధతులు, నూతన డిజైన్లు, కలంకారి డిజైన్లు, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాలపై ఈ శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికుల నైపుణ్యాలు పెరగడంతో పాటు వారి ఆదాయం మెరుగుపడేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్రికా ప్రొడ్యూసర్ కంపెనీ సందర్శన అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక నారాయణపేట పట్టణంలోని ధూల్‌పేట వీధిలో గల చిత్రికా ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి, అక్కడ స్థానిక మహిళా చేనేత కార్మికులు తయారు చేస్తున్న చీరలను పరిశీలించారు. చీరల తయారీ ప్రక్రియలో భాగంగా రంగులు అద్దడం, నూలు సిద్ధం చేయడం, దారం కండీలు కట్టడం, మగ్గంపై చీర నేయడం వంటి దశలను అడిగి తెలుసుకున్నారు. ఒక చీర తయారీకి పట్టే సమయం, కార్మికులకు రోజువారీగా లభించే ఆదాయం, చీరల విక్రయాలు, ఎగుమతులు, మార్కెటింగ్ వివరాలపై ఆరా తీశారు. మహిళా చేనేత కార్మికులు తమ శ్రమకు తగిన ఆదాయం లభించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు చేనేత కార్మికులు తమకు చేనేత పింఛన్లు అందడం లేదని కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అర్హులైన కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, నిబంధనల ప్రకారం పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శంకర్‌ను ఆదేశించారు. నారాయణపేట చేనేత కళను పరిరక్షించడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం అక్కడే ఉన్న పవర్ లూమ్స్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీ డీ ఎం మహేందర్ బాబు, చేనేత జౌళి శాఖ ఏ.డీ. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సామూహిక అత్యాచారం కేసులో నలుగురు

నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.11,000 జరిమానా

**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 09 (లోకల్ గైడ్) :** కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావడంతో నలుగురు నిందితులకు కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఆడెపు నీరజ 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.11,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నిందితుల వివరాలు 1. 1: గుండబోయిన గుండవేని శంకర్, తండ్రి పోశాలు, వయస్సు 45 సంవత్సరాలు, నివాసం పెద్దకాల్వల, పెద్దపల్లి. 2. 2: న్యాతరి స్వామి శివ, తండ్రి మధునయ్య, వయస్సు 40 సంవత్సరాలు, నివాసం సుల్తానాబాద్. 3.3: సంజయ్ కుమార్ యాదవ్, తండ్రి రాందేవ్, వయస్సు 30 సంవత్సరాలు, నివాసం బీహార్. 4.4: షేక్ సకియా బేగం ఏ పద్మ, భర్త షేక్ బాబా, వయస్సు 40 సంవత్సరాలు, నివాసం 5. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలానికి చెందిన బాధితురాలు సుల్తానాబాద్ మండలంలోని కట్నపల్లి వద్ద ఉన్న రైస్ మిల్లులో పనిచేస్తుండేది. ఈ క్రమంలో 06-09-2025న ూ4 పద్మ బాధితురాలిని నమ్మించి మార్కెట్‌కు తీసుకెళ్లింది. అనంతరం ఆమెను బెల్ట్ షాపునకు తీసుకెళ్లి మద్యం తాగించడంతో బాధితురాలు అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆ సమయంలో మిగిలిన నిందితులు ఆమెపై అత్యాచారానికి పాల్పడి, ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు.బాధితురాలు ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. అనంతరం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జీవన్ కేసు నమోదు చేశారు. తదుపరి, అప్పటి పెద్దపల్లి ఏసీపీ శ్రీమతి పి. సింధు శర్మ, ఐపీఎస్ పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపించారు. అనంతరం రిటైర్డ్ ఏసీపీ ఎం.డి. హబీబ్ ఖాన్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో విచారణ చేపట్టిన కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీమతి ఆడెపు నీరజ ఇరుపక్షాల వాదనలు విని, నిందితులపై నేరం రుజువు కావడంతో నలుగురికీ 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.11,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాత్ర ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. కృష్ణమూర్తి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా నిందితులకు శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించారు. పోలీస్ అధికారులకు కమిషనర్ అభినందనలు ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ అభినందించారు.పెద్దపల్లి డీసీపీ శ్రీ భూక్య రాంరెడ్డి, ఏసీపీ శ్రీ జి. కృష్ణ పర్యవేక్షణలో, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన సుల్తానాబాద్ సీఐ శ్రీ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ శ్రీ పెట్టెం చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుల్ శ్రీ వాసాల శ్రీనివాస్, పీసీ-1284 లైజన్ ఆఫీసర్ శ్రీ వోడ్నాల తిరుపతి రావు, ఏఎస్సై-227 తమ విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.

# శాస్త్రీపురం బంరుఖ్ నుదౌల పార్కు ను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానికులదే.

పలు ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాజెక్ట్ అభివృద్ధి, పారిశుధ్య పనులను అధికారులతో కలిసి పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ) :** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన శాస్త్రీపురం బంరుఖ్ నూదౌల పార్కు ను స్థానికులే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందనిరాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం అయన బహదూర్ పుర, అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు, జీ హెచ్ ఎం సీ ఎస్ ఈ, ఈ ఈ, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ విభాగం అధికారులతో కలసి చాంద్రాయణ గుట్ట, బహదూర్ పుర, అత్తాపూర్ సర్కిళ్లలో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాజెక్టు పనులను పరిశీలిస్తూ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్ల పక్కన ఎక్కడ కూడా చెత్త, చెదారం ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. బండ్లగూడ, చాంద్రాయణ గుట్ట ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



**పార్కు పరిసరాలు బాగుండేలా పర్యవేక్షించాలి :**

శాస్త్రీపురం బంరుఖ్ నూదౌల పార్కు నిర్వాణను హైడ్రా అధికారులు జీహెచ్ఎంసీకి అప్పగించారని తెలిపారు. ఇక పార్కులో చెత్త వేస్తున్నారని, పరిసరాలను శుభ్రంగా లేవనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకోసం అధికారులు పార్కు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పక్కనే ఉన్న నివాసాల వారు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారని, అలా వేయరాదన్నారు. పార్కును పరిశుభ్రంగా ఉంచుకోనేల స్థానికులు, పార్కు కు వచ్చే సందర్శకులదే అని సూచించారు. భవిష్యత్తులో స్థానికులతో ఒక కమిటీ వేసి పార్కు నిర్వహణ బాధ్యత వారికే అప్పచెప్పడం జరుగుతుందని జోనల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ను కల్పించడానికి ఏర్పాటు చేసిన పార్కు ను పాడు చేసుకోవద్దన్నారు. జోనల్ కమిషనర్ తో పాటు రాజేంద్రనగర్ జోనల్ ఎస్ ఈ నరేందర్ గౌడ్, రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్ పుర సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, లోకపెద్ద మల్లారెడ్డి, అరుణ కుమారి, ఈ ఈ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\